


www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 14 ఫిబ్రవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 329 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

చేతబడి అనుమానంతో ఇద్దరు దారుణ హత్య..


● 2లో

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాళేశ్వరంపై జ్యుడీషియల్
# ఎంక్వైరీ చేయిస్తాం

- -అవినీతిని బయట పెడుతుంటే ఎదురుదాడా?
- -వేటాడతాడట... అల్లాటప్పాగా కూర్చున్నామా?
- -నేను మంది పిల్లలను చంపి కుర్చీ ఎక్కలేదు
- -నల్లగొండకు పోయినోడు అసెంబ్లీకి రాలేదా?
- -తీర్మానంలో లోపాలుంటే సభకొచ్చి చెప్పాల్సింది
- -హరీశ్‌రావు ఎందుకు మద్దతు పలికిండు?
- -సీబీఐ విచారణ అడుగుతున్న బీజేపీ కేంద్రానికి
- -చెప్పి సిటింగ్ జడ్జిని ఇప్పించలేదా?
- -సీబీఐకి ఇస్తే కేసీఆర్ నుంచి గిల్లుకుందామనే?
- -ఎల్‌అండ్‌టీపై రెవెన్యూ రికవరీ యాక్టు
- -అవసరమైతే తప్పకుండా ప్రయోగిస్తాం
- -మేడిగడ్డ సందర్శనలో రేవంత్ వ్యాఖ్యలు
- -నీటిపారుదల శాఖపై నేడు శ్వేతపత్రం



**మేడిగడ్డ , ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్):**
కాళేశ్వరం ప్రాజెక్టులో చేసిన దోపిడీ బయట పడుతుందనే భయంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు బ్యారేజీ దగ్గరకు రాకుండా నల్లగొండలో సభ పెట్టుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును చూడడానికి తర్వాత

## రైతుల 'చలో ఢిల్లీ'
# ఉద్రిక్తం

- డ్రోన్లతో బాష్పవాయువు ప్రయోగించిన పోలీసులు
- రణరంగంలా పంజాబ్, హరియాణా సరిహద్దులు
- రైతులు ఢిల్లీకి చేరకుండా ఎక్కడికక్కడ నిర్బంధాలు
- శంభు వద్ద పోలీసులపైకి రాళ్లు రువ్విన రైతులు
- ఖాకీల రబ్బరు బుల్లెట్ తగిలి ఓ రైతు కంటికి గాయం
- భారీ ట్రాఫిక్ జామ్‌లతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- ఎమ్మెస్పీపై కమిటీలో ప్రతినిధుల పేర్లను సంఘాలు చేర్చలేదు
- హడావుడిగా ఎమ్మెస్పీ చట్టాన్ని తేలేం: కేంద్ర మంత్రి అర్జున్




## రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా

నేడు జైపూర్‌లో నామినేషన్ సమర్పణ
రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ బరిలో ప్రియాంక!



## బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతం..!

- కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక ఆట బొమ్మ కాదు
- నాగార్జున సాగర్‌లో కుంగిపోలేదా..? కడెం గేట్లు కొట్టుకుపోలేదా..?
- రైతుబంధు అడిగినోన్ని చెప్పుతో కొట్టమంటావా..?ఎన్ని గుండెల్రా మీకు..? :
- కేసీఆర్‌నే తిరగనివ్వరా..? ఏం చేస్తరు చంపేస్తారా..?
- కాంగ్రెస్ సర్కారుకు కేసీఆర్ హెచ్చరిక



**నల్గొండ, ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్)**
తెలివిలేక.. ప్రభుత్వాన్ని నడిపే చేతగాక మందిమీద బద్నాంపెట్టి బతుకుదామనుకుంటున్నారా? అట్లగాదు బిడ్డా జాగ్రత్తా..! బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతాం అంటూ అధికార కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరావు హెచ్చరించారు. ఛలో నల్లగొండ సభలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రం వచ్చాక కరెంటు తెచ్చాం. ఏడెనిమిది నెలల్లో కరెంటు బాగు చేసి ఏడాదిన్నర నుంచి 24గంటల కరెంటు రైతాంగానికి ఇచ్చాం. మీరంతా సంతోషంగా నడింట్లో పండుకొని పంటలు పండించారు. పాములు, తేళ్లు కరువంగా బాయిలకాడికి పోలే. కేసీఆర్ గవర్నమెంట్ పోంగనే కట్కేసినట్టే బంద్ అవుతుందా కరెంటు? నేను తొమ్మిదేళ్లు ఇచ్చిన కరెంటు దానికి ఏం రోగం అయ్యింది.. మాయ రోగం వచ్చిందా? యాడపోయే కరెంటు' అంటూ మండిపడ్డారు.

**దద్దమ్మల రాజ్యమైతే గట్లనే ఉంటది..**
'దద్దమ్మల రాజ్యం ఉంటే గట్లనే ఉంటది. చాతగాని చవటల రాజ్యం ఉంటే గట్లనే ఉంటది. వాళ్లు ఉన్నంత మాత్రాన మనం నర్వస్ కావొద్దు. ఎక్కడికక్కడ మనం నిలదీయాలి. ఏమైందిరా బిడ్డ నా కరెంటు అని అడగాలి. ఇవాళ నేను ఒక మాట కుల్లకుల్లగా చెబుతున్న. మొన్నటిదాకా


## రూ. 10 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ శామీర్‌పేట తహసీల్దార్



**, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 13**
లంచం తీసుకుంటూ శామీర్‌పేట తహసీల్దార్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. తహసీల్దార్ కార్యాలయంలోనే ఓ వ్యక్తి నుంచి రూ. 10 లక్షలు లంచం తీసుకుంటుండగా తహసీల్దార్ సత్యనారాయణను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం కార్యాలయంతో పాటు సత్యనారాయణ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. పాస్‌బుక్‌ల కోసం రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశాడు తహసీల్దార్. దీంతో బాధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

## భక్తుల ఇంటికే సమ్మక్క-సారలమ్మ ప్రసాదం..
# రేపటినుంచే బుకింగ్స్ !

హైదరాబాద్: తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) శుభవార్త చెప్పింది. గత జాతరలో మాదిరిగానే ఈసారి కూడా సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తుల ఇంటికి చేర్చే సేవను అందిస్తోంది. ఈ మేరకు దేవాదాయ శాఖతో టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దేవస్థానం నుంచి అమ్మవార్ల ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమను భక్తులకు సంస్థ అందజేయనుంది. మేడారం మహా జాతర ఈ నెల 21 నుంచి 24వ తేది వరకు జరుగుతుండగా.. ఈ నెల 14 నుంచి 25వ తేది వరకు ఆన్‌లైన్/ఆఫ్ లైన్‌లో అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని టీఎస్ఆర్టీసీ కల్పించింది. భక్తులు



రూ. 299 చెల్లించి సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్(కార్గో) కౌంటర్లలో, పీసీసీ ఏజెంట్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌ల వద్ద మేడారం ప్రసాదాన్ని బుకింగ్ చేసుకోవచ్చని తెలిపింది. ప్రత్యేక లింక్, పేటిఎం ఇన్‌సైడర్ యాప్‌లోనూ అమ్మవార్ల ప్రసాదాన్ని ఆర్డర్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ బుకింగ్ సమయంలో భక్తులు తమ చిరునామా, పిన్‌కోడ్, ఫోన్ నంబర్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించింది.

## ఎమ్మెల్యే లాస్య నందిత కారు ఢీకొని
# హోంగార్డు మృతి



**నల్గొండ, ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్)**
నల్గొండ సమీపంలోని చర్లపల్లి వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. హైదరాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ఢీకొని హోంగార్డు మృతిచెందాడు. మాజీ సీఎం కేసీఆర్ సభ నేపథ్యంలో అద్దంకి - నార్కట్‌పల్లి రహదారిపై ట్రాఫిక్‌ను పోలీస్ సిబ్బంది క్లియర్ చేస్తున్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారును మరో కారు ఢీకొంది. పోలీస్ సిబ్బంది పైకి లాస్య నందిత కారు దూసుకెళ్లింది. ప్రమాదంలో నార్కట్‌పల్లి పీఎస్‌లో పనిచేస్తున్న హోంగార్డు కిషోర్ మృతి చెందారు. మరో హోంగార్డుకు గాయాలు అయ్యాయి. హోంగార్డును ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనతో ఆ ప్రాంతంల్లో ట్రాఫిక్ జాం అయింది.

## కాళేశ్వరంపై జ్యుడీషియల్

# ఎంక్వైరీ చేయిస్తాం

వెళతామని అంటున్నారని, నిజానికి కేసీఆర్ వెళ్లాల్సింది కాళేశ్వరం కాదు కాశీకేనని ఎద్దేవా చేశారు. కాశీకి వెళ్లి సన్యాసం తీసుకొని బిచ్చమెత్తుకోవడం తప్ప ఆయనకేం మిగల్లేదన్నారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టు కింద కనీసం లక్ష ఎకరాల ఆయకట్టుకు నీళ్లివ్వలేదని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులో కేసీఆర్ సాగించిన అవినీతిపై న్యాయవిచారణ జరిపిస్తామని చెప్పారు. విచారణ బాధ్యతను సీబీఐకి ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జ్యుడీషియల్ కమిషన్‌కు సిటింగ్ జడ్జిని ఇప్పించే బాధ్యత తీసుకోవాలని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడం, దాని నిర్మాణ లోపాలను చూపించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, పత్రికా విలేకరులను మేడిగడ్డకు బస్సుల్లో తీసుకెళ్లింది. సీఎం రేవంత్, సాగునీటి పారుదల మంత్రి ఉత్తమ్ కూడా వారితో పాటే బస్సుల్లో ప్రయాణించారు. పరిస్థితిని పరిశీలించిన అనంతరం రేవంత్, ఉత్తమ్ విలేఖర్లతో మాట్లాడారు. అంతకుముందు ప్రాజెక్టు అంచనా వ్యయం, ఇప్పటివరకు అయిన వ్యయం, సృష్టించిన ఆయకట్టు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు ఈఎన్‌సీ సుధాకర్ వివరించారు. కాళేశ్వరంపై కేసీఆర్ అడుగడుగునా అబద్ధాలే చెప్పారని రేవంత్ ఆరోపించారు.

మొత్తం ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 20 లక్షల ఎకరాలకు నీరందే అవకాశం ఉండగా, ఇప్పటికే కోటి ఎకరాలకు నీరందిస్తున్నట్లు కేసీఆర్ గొప్పలు చెప్పుకున్నారన్నారు. రూ.94 వేల కోట్లు ఖర్చు పెట్టి, నీళ్లిచ్చింది 98,570 ఎకరాలకు మాత్రమేనని చెప్పారు. మొత్తం పంపులు పనిచేస్తే సంవత్సరానికి రూ.10,500 కోట్ల బిల్లు అవుతుందని, ప్రాజెక్టు నిర్వహణ, బ్యాంకు రుణాలు, వడ్డీ, ఇవన్నీ లెక్కేస్తే సంవత్సరానికి రూ.25 వేల కోట్లు దాటుతుందని వివరించారు. సంవత్సరానికి రూ.25 వేల కోట్లు ఖర్చు చేస్తే కేసీఆర్ అనుకున్నట్లు ప్రాజెక్టు పూర్తయితే... 19.63 లక్షల ఎకరాలకు నీళ్లు అందుతాయన్నారు. ప్రాజెక్టుకు రూ.1.27 లక్షల కోట్లను అంచనా వేస్తే ఇప్పటికే రూ.లక్ష కోట్లు ఖర్చయ్యాయని వివరించారు. రూ.2 లక్షల కోట్లు పెడితే కానీ ప్రాజెక్టు పూర్తి అవదన్నారు. నిర్మాణం సక్రమంగా జరిగితే 20 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందేదన్నారు. మేడిగడ్డ కుంగడంతో అది కూడా అనుమానంలో పడిందని చెప్పారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కూడా అదే టెక్నాలజీతో కట్టారని, ఇప్పటికే లీకేజీలు కనిపిస్తున్నాయని తెలిపారు. అధికారంలోకి రాగానే ఎన్‌డీఎసఏ నివేదికను పరిశీలించామని చెప్పారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌తో విచారణ జరిపించి, నివేదికను తెప్పించుకున్నామని, ప్రాజెక్టు డిజైన్, నిర్మాణ లోపాలు, నిర్వహణ లోపాలు, అంచనా వ్యయంలో లోపాలున్నట్లు విజిలెన్స్ నివేదిక ద్వారా గుర్తించామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ అంచనా రూ.1,800 కోట్లయితే రూ.4 వేల కోట్లకు పెంచారని, ఇందులో అవినీతి జరిగిందని చెప్పారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని స్వయంగా కాగ్ చెప్పిందని రేవంత్ ప్రస్తావించారు. విజిలెన్స్, కాగ్ నివేదికల ఆధారంగా సాగునీటి శాఖపై శ్వేతపత్రాన్ని రూపొందించామన్నారు. దానిపై బడ్జెట్ సమావేశాల్లో చర్చిద్దామంటే కేసీఆర్ తన బండారం బయట పడుతుందని ప్రజల ముందు దోషిగా నిలబడాల్సి వస్తుందన్న భయంతో వ్యూహాత్మకంగా శాసనసభను తప్పించుకొని కృష్ణా నది ప్రాజెక్టులపై తప్పుడు ఆరోపణలకు దిగారని మండిపడ్డారు. మీరు సీఎంగా ఉన్నప్పుడే కదా?

కృష్ణా ప్రాజెక్టుల స్వాధీనాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేద్దాం రమ్మని పిలుపునిస్తే కేసీఆర్ రాలేదన్నారు. కేంద్రానికి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వమే అప్పగించిందని కేసీఆర్ చెబుతున్నారని, నిజానికి ఆయన ముఖ్యమంత్రిగా ఉండగానే 2023 డిసెంబరు 1న సీఎంవో కార్యదర్శి స్మితాసభర్వాల్ ప్రాజెక్టులను అప్పజెప్పుతూ కేంద్రానికి లేఖ రాశారన్నారు. లేఖను అసెంబ్లీలో ప్రవేశపెట్టామని చెప్పారు. కాళేశ్వరం మీద అనుమానాల నివృత్తికి 13న మేడిగడ్డ వెళదాం రమ్మంటే తప్పించుకున్నారని చెప్పారు. కాలు విరిగిందన్న నెపం చూపుతూ డిసెంబరు నుంచి సమావేశాలకు రావడం లేదని, విరిగిన కాలుతో నల్లగొండ ఎలా వెళ్లారని రేవంత్ ప్రశ్నించారు. అసెంబ్లీ దగ్గరుందా? నల్లగొండ దగ్గరుందా? అన్నారు. కాళేశ్వరంపై చర్చ జరగకూడదని, బీఆర్ఎస్ దోపిడీ బయటపడకూడదనే లక్ష్యంతోనే నల్లగొండ సభ పెట్టుకున్నారని ఆరోపించచారు. నాలుగైదు పిల్లర్లు కూలితే తప్పా అని నల్లగొండ సభలో కేసీఆర్ అంటున్నారని, ఆయనకు ఏదీ తప్పుకాదని ఎద్దేవా చేశారు. చులకన మాటలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు.

తీర్మానంలో లోపాలుంటే వచ్చి సవరించాల్సింది

కేఆర్ఎంబీపై సలహా అడిగితే ఇచ్చే వాడిని కదా అని కేసీఆర్ అంటున్నారని రేవంత్ ప్రస్తావించారు. శాసనసభలోనే చర్చ పెట్టి సలహా అడిగామని, ఆదేశాలిచ్చయినా కేసీఆర్‌ను రప్పించాలని స్పీకర్‌ను కోరామని చెప్పారు. కేసీఆర్ వచ్చి సలహాలు, సూచనలు ఇచ్చాకే తీర్మానం చేద్దామని అనుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వం పెట్టిన తీర్మానం సరిగా లేదంటే హరీశ్‌రావు ఎందుకు మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. హరీశ్ మాటలకు విలువ లేదు, కేసీఆర్ కొట్టిపారేస్తాడని అప్పుడే సభలో అన్నానని, అనుకున్నట్లే దిక్కుమాలిన, పనికిమాలిన తీర్మానమని నల్లగొండ సభలో కేసీఆర్ అన్నారని ప్రస్తావించారు. తీర్మానంలో లోపాలుంటే కేసీఆరే వచ్చి సవరించాల్సిందని రేవంత్ వ్యాఖ్యానించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అంటున్న కేసీఆర్ అదేమాట శాసనసభకు వచ్చి చెప్పాలన్నారు. "మమ్మల్ని వెంటాడతాడట... అల్లాటప్పగా కుర్చీలో కూర్చోలేదు. ప్రజలు ఓట్లేసి ఎన్నుకున్న ప్రభుత్వం మాది. ఉద్యమం ముసుగులో మంది పిల్లలను చంపి కుర్చీ ఎక్కలేదు" అన్నారు. కుంగిపోయిన బ్యారేజీల మీద ఎందుకు మాట్లాడటం లేదన్నారు. కేఆర్ఎంబీ ప్రాజెక్టులపై మీ కార్యదర్శి రాసిన లేఖను బయట పెడితే... దానిపై ఎందుకు స్పందించడం లేదు? ఆమె మీ అనుమతి తీసుకుని రాశారా లేదా? ఆ విషయం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మీకు లేదా? కేసీఆర్ అవినీతి చిట్టా మొత్తం ప్రజలకు తెలిస్తే ప్రతిపక్ష హోదా కూడా రాదని ఎద్దేవా చేశారు. కుర్చీ పోగానే కేసీఆర్‌కు గుర్తొచ్చేది నీళ్లు, నల్లగొండ ఫ్లోరైడ్ బాధితులని చెప్పారు.

వాస్తవాలను సమాజానికి చెప్పండి

ఎమ్మెల్యేలు, మీడియాకు నిజాలేమిటో చెప్పాలని మేడిగడ్డకు తీసుకొచ్చామని రేవంత్ ప్రకటించారు. న్యూయార్క్ స్క్వేర్‌లో ఇదో 'మ్యాన్ మేడ్ వండర్' అని గత ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చుకుందని, జాతీయ మీడియాలో చెప్పలేనంత ప్రచారం చేసుకుందని చెప్పారు. నేషనల్ మీడియా కూడా మేడిగడ్డ పరిస్థితులను చూపించాలని రేవంత్ కోరారు. ఇక్కడి అవినీతిపై చర్చలు పెట్టాలన్నారు. శాసనసభకు వస్తే కేసీఆర్ గౌరవం తగ్గకుండా చూస్తామని హామీ ఇచ్చారు. "రేపు ఉదయం దయచేసి సభకు రండి. శ్వేతపత్రంపై చర్చలో పాల్గొని సూచనలు ఇవ్వండి. ప్రజల కోసం ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఒక్క క్షణమైనా ఆలోచన చేయండి" అన్నారు. కృష్ణా ప్రాజెక్టుల విషయంలో ఏనుగు ఇప్పటికే దాటిపోయిందని, మిగిలిన తోకను పట్టుకొని గుంజే ప్రయత్నం తమ ప్రభుత్వం చేస్తోందని రేవంత్ చెప్పారు. అన్ని పాపాలకు కేసీఆరే కారణమని, ఆయనే ప్రాజెక్టులను అప్పజెప్పాడని, నిర్వహణకు నిధులు ఇచ్చాడని, కేబినెట్‌లో ఆమోదించి, లేఖలు కూడా రాశారని రేవంత్ ఆరోపించారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే మిగిలిన పిల్లర్లలో ఎన్ని ఉంటాయో ఎన్ని ఊడతాయో తేలుతుందన్నారు. సుందిళ్ల ఏ క్షణమైనా కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ ఐదు అడుగులు కుంగిందన్నారు. కేసీఆర్ సభకు వచ్చిఎల్ అండ్ టీ సంస్థను బ్లాక్ లిస్టు చేయాలా? వద్దా? సర్టిఫికెట్ ఇచ్చిన అధికారులను శిక్షించాలా? వద్దా? కాళేశ్వరం అవకతకవలపై మాజీ సీఎం, మాజీ నీటిపారుదల మంత్రిల అభిప్రాయం ఏమిటో చెప్పాలన్నారు కాలు ఇరిగినా, చేతకాక పోయినా మీ కోసం సభకు వచ్చిన అని చెబుతున్న కేసీఆర్‌కు జనం కోసం వచ్చే లక్షణం ఎన్నడూ లేదన్నారు.

ఎంతో మంది పిల్లలు చనిపోతే, ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుంటే, ఎంతో మంది గొప్ప వ్యక్తులు చనిపోతే చూడటానికి రాని కేసీఆర్ ఇప్పుడు కుర్చీ పోవడంతో కుర్చీని వెతుక్కుంటూ నల్గొండ వచ్చారని రేవంత్ ఎద్దేవా చేశారు. దక్షిణ తెలంగాణ మొత్తం లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని తెలియడంతో సానుభూతి కోసం నాకు కాలు లేదు, అవిటివాడిని, నడవలేకపోతున్నా అంటూ ఓట్లు అడుక్కోవడానికి వచ్చాడన్నారు. అవినీతిపరుడిగా పచ్చిగా పట్టుబడ్డ కేసీఆర్‌ను కుర్చీ నుంచి దించి రెండు నెలలు కాకముందే అడుక్కునే పని మొదలు పెట్టారన్నారు. నిజాం హాస్పిటల్ సానుభూతి పదేళ్లు అక్కరకు వచ్చిందని, ఇప్పుడు వీల్ చెయిర్‌తో ప్రయోగాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నల్లగొండ సభకు జనాలు దొరకకపోతే కల్వకుర్తి నుంచి బస్సులు పెట్టి తోలుకుపోయిండని ఆరోపించారు. కవులు, కళాకారులు, మేధావులంతా కాళేశ్వరానికి వచ్చి చూడాలని రేవంత్ పిలుపునిచ్చారు. హెలికాప్టర్ పెట్టినా రాని కేసీఆర్ తర్వాత వస్తానని చెబుతున్నారని, ఇక ఆయన వెళ్లాల్సింది కాళేశ్వరం కాదని, కాశీకి వెళ్లి సన్యాసం పుచ్చుకొని బిచ్చమెత్తుకోవాలని ఎద్దేవా చేశారు.

నిపుణుల అభిప్రాయాల మేరకు చర్యలు

కాళేశ్వరం విషయంలో సాంకేతిక నిపుణుల అభిప్రాయం మేరకు చర్యలు ఉంటాయని రేవంత్ చెప్పారు. ఒకటి రెండు పిల్లరు కూలితే ఏమవుతుందని కేసీఆర్ అంటున్నాడని, కేసీఆర్‌కు ఒక కాలు విరిగితే... ఆస్పత్రికి ఎందుకు వెళ్లాడని ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టులో ఎల్ అండ్ ఉందా? ఇంకెవరైనా ఉన్నారా? తేలాల్సి ఉందన్నారు. మరమ్మతులకు ఎల్ అండ్ టీ ముందుకు రాకపోతే రెవెన్యూ రికవరీ యాక్టును అమలు చేసి, ప్రజాధనాన్ని రికవరీ చేస్తామన్నారు. కేసును సీబీఐకి ఇవ్వాలనడం కిషన్‌రెడ్డి అతి తెలివితేటకు నిదర్శనమని, సీబీఐకి ఇస్తే కళ్లెం తమ చేతిలోకి వస్తుందని, కేసీఆర్ నుంచి గిల్లుకోవచ్చని ఆయన ఆలోచిస్తున్నారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో లేఖ రాయించి, సిట్టింగ్ జడ్జిని ఇప్పించే ప్రయత్నం చేయాలన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వంపై సీబీఐ, ఈడీ, ఆదాయపన్ను శాఖలతో ఎందుకు విచారణ చేపట్టలేదన్నారు. కిషన్‌రెడ్డి వరంగల్‌లోనే ఉండి తానెందుకు రాలేదు? ఎమ్మెల్యేలను ఎందుకు పంపలేదు? ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు మేము వెళ్లడం లేదా? అని ప్రశ్నించారు.

వ్యయం రూ.93,570 కోట్లు

కాళేశ్వరం రెండు టీఎంసీల ప్రాజెక్టు అంచనా విలువ రూ.94,413 కోట్లని ఈఎన్‌సీ సుధాకర్ చెప్పారు. ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేలకు వివరించారు. కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణం రూ.44,614 కోట్లని, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.28,886 కోట్లు పెట్టిందని చెప్పారు. మొత్తం రూ.73,500 కోట్లు అయ్యిందన్నారు. మూడో టీఎంసీ అంచనా వ్యయం రూ.33,459 కోట్లు కాగా, రుణాల కింద రూ.17,051 కోట్లు, రాష్ట్ర వాటాగా రూ.3,321 కోట్లు... మొత్తం రూ.20,372 కోట్లు అవుతుందన్నారు. మొత్తం మూడు టీఎంసీల అంచనా వ్యయం రూ.1,27,772 కోట్లు అయితే... ఇప్పటివరకు రూ.93,872 కోట్లను ఖర్చు చేశామన్నారు. ఇందులో రూ.61,665 కోట్లు రుణాలైతే, రాష్ట్ర ప్రభుత్వం రూ.32,207 కోట్లు పెట్టిందని చెప్పారు. 97,477 ఎకరాలు అవసరం కాగా, ఇప్పటివరకు 66,190 ఎకరాలను సేకరించామని, 31,287 ఎకరాలను సేకరించాల్సి ఉందని చెప్పారు. దీని కోసం ఇంకా రూ.5,438 కోట్లు కావాలన్నారు. 19,63,360 ఎకరాలకు సాగు నీరు లక్ష్యం కాగా ఇప్పటివరకు 98,570 ఎకరాలకు నీరు ఇచ్చామని చెప్పారు. మేడిగడ్డలో 8 బ్లాకుల కింద మొత్తం 85 పిల్లర్లు ఉన్నాయని, 7వ బ్లాకులో పిల్లర్లు కుంగిపోయాయని తెలిపారు. మూల కారణాన్ని కనుగొనడానికి పరీక్షిస్తున్నామని, బ్లాక్ 7కు టెస్టులు పూర్తయ్యాయని, 6, 8 బ్లాకులకు కూడా టెస్టులు చేయాల్సి ఉందని చెప్పారు. ఇవి నాలుగు రోజుల్లో పూర్తవుతాయన్నారు. ల్యాండ్ మైన్ అయ్యిందా, ఫెయిల్యూరా? తేలాల్సి ఉందని అన్నారు.

కేసీఆర్ చీకటి మిత్రులు రాలేదు

కేసీఆర్ చీకటి మిత్రులైన బీజేపీ వాళ్లు కూడా కాళేశ్వరం పర్యటనకు రాలేదని, వాళ్ల ఎమ్మెల్యేలు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ ఆరోపించారు. చీకటి పొత్తులు ఎన్నాళ్లు? లోక్‌సభ ఎన్నికల్లో బయటపెట్టక తప్పదు అన్నారు. జ్యుడీషియల్ ఎంక్వైరీ వద్దని, తమ చేతికి ఇవ్వాలని బీజేపీ వాళ్లు ఎందుకు అడుగుతున్నారో తెలుసని, టీఆర్ఎసతో కూర్చొని మాట్లాడుకోవడం కోసమేనని వ్యాఖ్యానించారు. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవడానికి సహకరిస్తారా లేక కాపాడడానికి ప్రయత్నిస్తారో బీజేపీ స్పష్టం చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాలు ముగియగానే కాళేశ్వరం అవినీతిపై దృష్టి పెడతామన్నారు.

# బతుకనివ్వం.. వెంటపడుతం.. వేటాడుతం..!

నడిచిన కరెంటు కాకుండా.. ఇదే మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలంలో 4వేల మెగాపవర్ ప్లాంట్ కట్టినం జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో. 90శాతం పనులు పూర్తయ్యాయి. రెండుమూడు నెలలు తిప్పలుపడితే 4వేల మెగావాట్ల పవర్ వస్తుంది. రామగుండంలో ఆ నాడు మొదలుపెట్టిన ఎన్టీపీసీ 800 మెగావాట్ల పవర్ వచ్చింది. ఇంకో 800 మెగావాట్లు రాబోతున్నది. ఆ నాడు నడిపిన నాడు ఉన్నదాని కంటే 5600 మెగావాట్ల పవర్ కరెంటు ఎక్కువగ ఉండంగ కూడా.. వీళ్లకు ఏం రోగం పుట్టింది.. కరెంటు ఎందుకు ఇస్తలేరు ? ఎందుకు తిప్పలుపెడుతున్నరు ? బిడ్డా ఛలో నల్లగొండతోనే ఆపం. ఎక్కడ దొరికితే అక్కడ బజార్లలో నిలదీస్తాం' అని స్పష్టం చేశారు.

ప్రజలను ఇబ్బందుల పెడితే బజారులో నిలబెడతాం..

ప్రజలను కరెంటుకు తిప్పలు పెట్టినా.. నీళ్లకు తిప్పలుపెట్టినా.. మంచినీళ్లకు తిప్పలుపెట్టినా ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలబెడుతాం. మీకు గవర్నమెంట్ ఇచ్చారు. మాకు ప్రతిపక్షం బాధ్యత ఇచ్చారు. మిమ్మల్ని నిలదీసే బాధ్యత ఇచ్చారు తప్పా.. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తం తప్పా.. వదిలిపెడతాం అనేదాంట్లో ఉండొద్దు. ప్రజలకు అన్యాయం చేయొద్దు. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా.. ఏ విధంగా బీఆర్ఎస్ గవర్నమెంట్ ఇచ్చిందో.. ఆ విధంగా కరెంటును పునరుద్ధరించాలి. ఆవిధంగా రాష్ట్ర రైతాంగానికి కరెంటు ఇవ్వాలి. కానీ వీళ్ల యవ్వారం ఎట్లున్నది ? చరిత్రలో ఎన్నడూ లేదు. అసెంబ్లీలో జనరేటర్ పెట్టారు వీళ్ల తెలివికి. మొన్న మనోళ్లు మీటింగ్‌లో తిరుగుతుంటే.. ఒక్క మీటింగ్‌లో మాట్లాడుతుంటే ఏడుమాట్లు పోతది కరెంటు. నల్లగొండలో జగదీశ్‌రెడ్డి మాట్లాడుతుంటే ఏడుసార్లు కరెంటు పోతది. ఏం మాయరోగమచ్చింది. మీకు తెలివి లేక.. నడపరాక.. చేతగాక ఇవాళ మందిమీద బద్నాం పెట్టి బతుకుదామనుకుంటున్నరా? అట్లగాదు బిడ్డా జాగ్రత్త బతుకనివ్వం. వెంటపడుతం. వేటాడుతం' అని హెచ్చరించారు.

ఉత్తర తెలంగాణ వర ప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక ఆటబొమ్మ కాదు.. అవగాహన చేసుకొని మాట్లాడాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. చలో నల్లగొండ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

చలో నల్లగొండ సభ నుంచి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా. ఇవాళ గోదావరికి ప్రధానమైన ఉపనది ప్రాణహిత. ఇవాళ కూడా 5 వేల క్యూసెక్కుల నీళ్లు వస్తున్నాయి. అవి ఎత్తిపోయాలి. ఎల్ఎండీ, ఎంఎండీ నింపాలి. రైతులకు నీళ్లు ఇవ్వాలి. కానీ ఏం జేస్తుండ్రు.. మేడిగడ్డ పోతాం. బూరుగుగడ్డ పోతాం. బొందలగడ్డ పోతాం.. ఏం తొకమట్ట ఉన్నాది మేడిగడ్డ వద్ద.. బిడ్డ ఈ స్టేజీ మీద ఉన్న నాయకులంతా అసెంబ్లీ అయిపోయాక మేం కూడా అక్కడికి పోతాం.. మీ బండారం బయటపెడుతాం. మీ చరిత్ర మొత్తం ఎండగడుతాం. ఓ లంగచాత పెట్టి పోయిన ప్రభుత్వాన్ని బద్నాం చేయాలి.. బట్టకాల్చి మీద వేయాలని చెప్పి మేం మేడిగడ్డ పోతాం అంటరు. మేడిగడ్డకు పోయి ఏం పీకుతరు.. ఎందుకు పోతున్నావు మేడిగడ్డకు. దమ్ముంటే నీళ్లు ఎత్తిపోయి.. నీళ్లు ఉన్నాయి.. కాపర్ డ్యాం పెట్టి కూడా నీళ్లు ఎత్తిపోయొచ్చు. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే దుష్టబుద్ధి పెట్టుకుని రైతుల పొలాలు ఎండబెడుతారా.. మహబూబాబాద్, డోర్నకల్, సూర్యాపేట, తుంగతుర్తికి నీళ్లు వస్తలేవు. తగ్గిపోతున్నాయి. ఇదా మీ రాజకీయం.. చిల్లర రాజకీయం అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

నాగార్జున సాగర్‌లో కుంగిపోలేదా..? కడెం గేట్లు కొట్టుకుపోలేదా..?

మేడిగడ్డ వద్ద 250 నుంచి 300 పిల్లర్లు ఉంటాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే ఒక ఆట బొమ్మ కాదు. గోదావరి మీద మూడు బ్యారేజీలు ఉంటాయి. 200 కిలోమీటర్ల టన్నెల్స్ ఉంటాయి. 1500 కి.మీ. కాల్వ ఉంటది. 19 సబ్‌స్టేషన్లు, 20 రిజర్వాయర్లు ఉంటాయి. ఇదంతా కాళేశ్వరం ప్రాజెక్టు కాదట. ఒక రెండు మూడు పిల్లర్లు కుంగిపోయాయి. ఎన్నిసార్లు కుంగిపోలేదు. సాగర్‌లో కుంగిపోలేదా..? కడెం ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోలేదా..? మొన్నటి దాకా మూసీ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోలేదా..? ఏదన్నపోతే సర్దాలి.. మంచిగా చేయాలి. తొందర రైతులకు నీళ్లు ఇవ్వాలి. మేం మేడిగడ్డం పోతాం.. బొందలగడ్డ పోతాం ఇది రాజకీయమా.. ఇది తెలివా..? ఇది కాదు రాష్ట్ర ప్రజలకు కావాల్సింది అని కేసీఆర్ సూచించారు.

చలో నల్లగొండ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. రైతులను చెప్పుతో కొడుతావా..? తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా..? ఎన్ని గుండెర్రా మీకు అని కేసీఆర్ ధ్వజమెత్తారు. చలో నల్లగొండ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఈ రాష్ట్రానికి మేం చేసిన కాడికి చేశాం. ఫలితం చూశాం. ఒకనాడు ఏడ్సిన తెలంగాణ.. నేడు మూడు కోట్ల టన్నుల వడ్లు పండించింది. రైతుబంధు ఇవ్వడానికి కూడా చేతనైత లేదు. ఇంత దద్దమ్మలా..? రైతుబందు కూడా ఇవ్వరా..? అన్నదాతలను పట్టుకుని రైతుబంధు అడిగినోన్ని చెప్పుతో కొట్టమంటావా..? ఎన్ని గుండెర్రా మీకు..? ఎట్ల మాట్లాడుతారు.. కండకావరమా..? కండ్లు నెత్తికి వచ్చినాయా..? ప్రజలను అలా అనొచ్చా..? ఒక్క మాట చెబుతున్నా జాగ్రత్త.. నోటి దరుసుతో మాట్లాడేటోళ్లరా%ొా% చెప్పులు పంటలు పండించే రైతులకు కూడా ఉంటాయి. రైతుల చెప్పులు ఎట్ల ఉంటయి.. బందోబస్తుగా ఉంటాయి.. గట్టిగా ఉంటయి.. ఒక్కటే చెప్పు దెబ్బతో మూడు పళ్లు ఊసిపోతాయి. దానికోసమేనా మీరు అడిగేది. ఇది మర్యాదనా.. గౌరవమా..? ప్రజలను గౌరవించే పద్ధతా..? చేతకాకపోతే జర తర్వాత ఇస్తా.. లేదంటే మాకు చేయొస్తే లేదు అని చెప్పాలి. కానీ అడిగినోని చెప్పుతో కొట్టాలి అని అంటారా..? అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

కేసీఆర్‌నే తిరగనివ్వరా..? ఏం చేస్తరు చంపేస్తారా..?

కేసీఆర్ చలో నల్లగొండ అంటే కేసీఆర్‌ను తిరగనివ్వం అని అంటరు. ఇంత మొగోళ్లా..? కేసీఆర్‌ను తిరగనివ్వరంట.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌నే తిరగనివ్వరా..? ఏం చేస్తరు చంపేస్తరా..? దా.? చంపుతావా ఏపాటి చంపుతావో దా..? కేసీఆర్‌ను చంపి మీరు ఉంటారా.. ఇది పద్దతా.. ప్రతిపక్ష పార్టీ తప్పకుండా ప్రజల తరపున వస్తది. ప్రజల మధ్య అడుగుతది. మీకు దమ్ముంటే మేం చేసిన దానికంటే మంచిగా చేసి చూపియ్. కరెంట్ మంచిగా ఇచ్చి చూపియ్.. ఆగమాగం కావొద్దు. పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేయాలి. దాని గురించి మాటలేదు. ఖమ్మంలో సీతారామ పూర్తి చేయాలి. దాని గురించి ముచ్చట లేదు. గురుకులాలు ఎక్కువ పెట్టాలి.. ఆ ముచ్చట లేదు. కరెంట్ మంచిగా ఇవ్వాలి.. ఆ ముచ్చట లేదు. ఇవన్నీ మాయం చేసి బలాదూర్‌గా తిరుగుదాం అనుకుంటున్నారా..? తిరగనివ్వం జాగ్రత్త అని చెబుతున్నాం. తప్పక నిలదీస్తాం. ఎండగడుతాం అని కేసీఆర్ హెచ్చరించారు.

## రైతుల 'చలో ఢిల్లీ'

# ఉద్రిక్తం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13 : పొలాలనన్నీ హలాలదున్నీ ఇలాతలంలో హేమం పిండగ, జగానికంతా సౌఖ్యం నిండగ విరామమెరుగక పరిశ్రమించే.. రైతన్నల 'చలో ఢిల్లీ' కార్యక్రమం ఉధృతంగా సాగుతోంది. రైతే రాజు అనే పాలకులే.. రాజధానికి చేరకుండా రైతులకు అడుగడుగునా సృష్టించిన అడ్డంకులను ఎదుర్కొంటూ, బాష్పవాయు ప్రయోగాలను, పోలీసు బలప్రయోగాలను, నిర్బంధకాండను ఛేదించుకుంటూ ముందుకు సాగుతోంది. అన్ని పంటలకు కనీస మద్దతు ధర హామీ చట్టం, రుణమాఫీ, రైతులకు ఫించన్లు తదితర డిమాండ్ల అమలు కోసం సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'చలో ఢిల్లీ' నిరసనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. సోమవారం అర్ధరాత్రి కేంద్రమంత్రులతో రైతు నేతల చర్చలు విఫలం కావడంతో మంగళవారం ఉదయం 10 గంటలకు.. 200 రైతు సంఘాల అధ్వర్యంలో పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్ నుంచి లక్ష మందికి పైగా రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆరు నెలలకు సరిపడా ఆహారం, ఇతర నిత్యావసరాలను తీసుకుని వందలాది ట్రాక్టర్ ట్రాలీల్లో, ఇతర వాహనాల్లో బయల్దేరారు. అయితే హరియాణాలో బీజేపీ సర్కారు ఉండడంతో.. రైతులు రాజధానికి చేరకుండా అడ్డుకునేందుకు పలు ప్రాంతాల్లో అడ్డంకులు సృష్టించింది. 15 జిల్లాల్లో 144 సెక్షన్ విధించింది. 64 కంపెనీల పారామిలటరీ బలగాలను.. రాష్ట్ర పోలీసు శాఖకు చెందిన 50 కంపెనీల బలగాలను రంగంలోకి దించింది. పంజాబ్‌తో సరిహద్దులున్న అంబాలా, జింద్, ఫతేహాబాద్, కురుక్షేత్ర, సిర్సా ప్రాంతాల్లో వారు ముళ్లకంచెలు, కాంక్రీట్ బారియర్లు పెట్టారు. అల్లర్లను నియంత్రించే వాహనాలను, జలఫిరంగులను మోహరించారు.వాటిని ఛేదించుకుని ముందుకు వెళ్లే ప్రయత్నం చేసిన రైతులపై బాష్పవాయు ప్రయోగం చేశారు. ముఖ్యంగా.. పంజాబ్, హరియాణా సరిహద్దు శంభు వద్ద పదివేలకు పైగా రైతులు చేరుకుని నిరసన తెలుపుతూ.. పోలీసులపైకి రాళ్లు విసరడం, వంతెనపై ఉన్న బారికేడ్లను కిందికి విసరడంతో పోలీసులు వారిపై డ్రోన్ల ద్వారా టియర్ గ్యాస్ ప్రయోగించారు. వాటర్ క్యానన్లను ప్రయోగించి రైతులను నిరోధించారు. ఇరువర్గాల మధ్య కొన్ని గంటలపాటు ఈ ఘర్షణ కొనసాగింది. పోలీసులు ప్రయోగించిన ఓ రబ్బర్ బుల్లెట్ తగిలి సత్వీర్ అనే రైతు కంటికి తీవ్రగాయమైంది. గాయం కారణంగా కిందపడ్డ సత్వీర్ పైకి లేచేలోపే పోలీసులు అతడున్న చోటుకు టియర్ గ్యాస్ షెల్ విసిరారు. ఇంతలో అక్కడున్న రైతులు అతణ్ని చేతులపై ఎత్తుకుని ఆస్పత్రికి తరలించే యత్నం చేశారు. కొన్నిచోట్ల రైతులు రహదారులపై అమర్చిన కాంక్రీట్ బారికేడ్లను దాటుకుని ముందుకెళ్లేందుకు తమ ట్రాక్టర్లను పక్కనే ఉన్న పొలాల్లోకి దించి.. ఆ అడ్డంకులను దాటాక మళ్లీ రోడ్లపైకి తెచ్చారు. ఢిల్లీకి వేల సంఖ్యలో వాహనాల్లో బయల్దేరిన రైతులు కొన్ని ఎక్స్‌కవేటర్లను కూడా తీసుకొచ్చారు. దారి మధ్యలో బారికేడ్లను తొలగించేందుకు వాటిని వినియోగించారు. చాలాచోట్ల పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించినప్పుడు అవి తమ వద్ద పడగానే.. రైతులు వాటిపై జనపనార సంచులు కప్పేసి పొగ వ్యాపించకుండా ఉండేందుకు ప్రయత్నించారు. కాగా.. ఖట్టర్ సర్కారు హరియాణాను కశ్మీర్ లోయలా మార్చేసిందని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేత శర్వణ్ సింగ్ పంధర్ మండిపడ్డారు.

రైతులు నామినేట్ చేయలేదు..

కనీస మద్దతు ధరపై 2022 జూలైలో తాము ఏర్పాటు చేసిన కమిటీలో.. రైతు సంఘాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయలేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2022 జూలై 12న ఈ కమిటీని ఏర్పాటుపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ కమిటీలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు ఉంటారని పేర్కొంది. వ్యవసాయ శాఖ మాజీ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ నేతృత్వంలో ఏర్పాటయ్యే కమిటీలో మొత్తం 29 మంది సభ్యులుంటారని వెల్లడించింది. అందులో 25 మంది పేర్లను ప్రభుత్వం పేర్కొంది. మరో ముగ్గురి పేర్లను.. కిసాన్ సంయుక్త మోర్చా ప్రతిపాదిస్తే చేరుస్తామని వివరించింది. కానీ ఆ పేర్లను రైతులు ఇప్పటికీ నామినేట్ చేయలేదని తాజాగా వెల్లడించింది. కాగా, రైతులపై మిలటరీ, బాష్పవాయు ప్రయోగం దుర్మార్గమని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం తక్షణమే రైతులతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతులు ఢిల్లీలోకి అడుగుపెట్టకుండా పోలీసులు ముళ్లకంచెలు, కాంక్రీట్ శ్లాబ్‌లతో రోడ్లపై కోట కట్టారంటే అతిశయోక్తి కాదు. హరియాణా, పంజాబ్, యూపీ రాష్ట్రాలతో ఢిల్లీకి ఉన్న సరిహద్దుల వద్ద సిమెంటు దిమ్మలు, ముళ్ల కంచెలు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. గతంలో రైతు ఉద్యమాలకు ప్రధాన నిరసన స్థలాలుగా ఉన్న సింఘూ, టిక్రీ సహా ఇతర పాయింట్ల వద్ద పోలీసులను భారీగా మోహరించారు. నిరసనల నేపథ్యంలో నగరంలో పోలీసులు ఆంక్షలతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎర్రకోట ప్రాంగణాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నామని.. సందర్శకులను అనుమతించట్లేదని పురావస్తు శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు.. 'చలో ఢిల్లీ' పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తున్న రైతులపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని కోరుతూ 'సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్'.. సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌కు విజ్ఞప్తి చేసింది. ఢిల్లీలో ఆంక్షలున్న నేపథ్యంలో లాయర్లు కేసు విచారణకు హాజరు కాలేకపోతే, ఆయా కేసుల్లో ప్రతికూల తీర్పులు ఇవ్వకుండా కోర్టులను ఆదేశించాలని కోరింది. లాయర్లు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి ఆలస్యమైతే తాము సర్దుకుపోతామని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది.

# రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా

న్యూఢిల్లీ, జైపూర్, ఫిబ్రవరి 13: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారని మంగళవారం పార్టీ వర్గాలు తెలిపాయి. ఆమె బుధవారం జైపూర్ వెళ్లి నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారని సమాచారం. ఆమె వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రా వెళ్లనున్నారు. నామినేషన్ పత్రాల సమర్పణకు గురువారం చివరి రోజు కాగా, 27న ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం సోనియా తొలిసారిగా ఎగువ సభలో అడుగుపెట్టనున్నారు. ఆమె ఖాళీ చేసిన రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక పోటీ చేసే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## చేతబడి అనుమానంతో ఇద్దరు దారుణ హత్య ..

గూడూరు: మంత్రాల నెపంతో ఇద్దరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ప్రశాంతంగా ఉన్న పల్లెలో చేతబడులు చేస్తున్నారని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని అందరూ చూస్తుండగానే నడీ రోడ్డుపై కిరాతకంగా హత్య చేశారు. ఈ దారుణ ఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో జరిగింది. గూడూరు మండల కేంద్రంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన తల్లి కొడుకులు ఆలు కుంట్ల సమ్మక్క(50) కొడుకు ఆలుకుంట్ల సమ్మయ్య (35) లను అదే గ్రామానికి చెందిన కుమారస్వామి అనే వ్యక్తి రాడ్డుతో తలపై మోదీ అతి కిరాతకంగా ఇద్దరినీ హత్య చేశారు. తన కుటుంబ సభ్యులపై మంత్రాలు చేస్తున్నారనే కక్షతో కుమారస్వామి కక్షలు పెట్టుకొని ఈ దారుణానికి ఒడగట్టినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. హత్య చేసిన నిందితుడు కుమారస్వామిని పోలీసులు అదుపులో తీసుకున్నారు

# గిరి బిడ్డలకు ర్యాంకుల పంట.

**జేఈఈ మెయిన్స్ ఫలితాల్లోగురుకులం బాలికల హవా**

**పరీక్ష రాసిన 35 మందిలో 18 మంది మెయిన్స్ కు అర్హత పొందిన గిరి బిడ్డలు**

**అభినందించిన కళాశాల ప్రిన్సిపల్**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
గిరిజన గురుకుల బాలికలు తమ ప్రతిభ చాటారు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో గిరి బిడ్డలు మెరిశారు. విడుదలైన పరీక్ష ఫలితాల్లో ర్యాంకుల పంట సృష్టించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ ఏడాది భద్రాచలం గిరిజన గురుకులానికి చెందిన 35 మంది ఎంపీసీ బాలికలు జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యారు. మంగళవారం విడుదలైన జేఈఈ పరీక్ష ఫలితాల్లో ఈ 35 మంది బాలికల్లో 18 మంది జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు క్వాలిఫై కావటం గమనార్హం.ఇందులో డి ఐశ్వర్య 79.065, కే శ్రావణి 74.57, ఇర్పాస్వాంజిత 68.2, టి సింధు 67.83 శాతం ఫలితాలు సాధించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల నుంచి హాజరైన 35 మంది గిరిజన బాలికల్లో 18 మంది జేఈఈ మెయిన్స్ అర్హత సాధించి అడ్వాన్స్ కు క్వాలిఫై అవ్వటం అభినందనీయమని, గిరిజన గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ ఎం దేవదాసు పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన సమావేశంలో జేఈ మెయిన్స్ లో సత్తా చాటిన గిరి బిడ్డలను ఆయన అభినందించారు. భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ ప్రత్యేక శ్రద్ధ మరియు ఆర్.సి.ఓ. టి.వెంకటేశ్వర రాజు ప్రోత్సాహం, గిరిజన గురుకుల సొసైటీ అధికారుల పర్యవేక్షణ, అంకిత భావంతో పాఠాలు బోధించిన లెక్చరర్ల కష్టం, గిరిజన బాలికలు చదువులో రాణించటానికి దోహదపడుతోందని అన్నారు. గతంలో కూడా ఇదే కళాశాల నుంచి1 ఐఐటి,12 ఎన్ఐటీలు,1



జి.ఎఫ్.టి.ఐ,1 ట్రిపుల్ ఐటి,1 ఐజర్,1 ఎంబీబీఎస్ సీట్లను భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల బాలికలు సాధించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను అధికారులు రక్షించాలి కార్పొరేటర్ సాగర్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
ప్రభుత్వ స్థలాలను అధికారులు రక్షించి ప్రజల సౌకర్యాలకు ఉపయోగించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ సాగర్ గౌడ్ అన్నారు. ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సికిందర్ గూడలోని ప్రభుత్వ భూమిలో సర్వే నెంబర్ 9, 14, 15, 16, 19 లలో ప్రభుత్వ భూమి ఉందన్నారు. అవసరం అయితే ప్రభుత్వ స్థలమని నిరూపిస్తామన్నారు. కొంతమంది కబ్జా దారులు ప్రభుత్వ భూమని కాజేసేందుకు నకిలీ పత్రాలను సృష్టించి కోర్టు నుంచి స్టే తీసుకొస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అవసరం అయితే సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను అధికారులు రక్షించాలని ఆయన కోరారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట విషాదం.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :/**
రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇంట విషాదం నెలకొంది. భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు (70) అనారోగ్యంతో మంగళవారం ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. హోమియో ఎండి చదివిన మల్లు వెంకటేశ్వర్లు ఆయుష్ శాఖలో ప్రొఫెసర్ గా అడిషనల్ డైరెక్టర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం వైరాలోని 1 వ వార్డులో ఉన్న తన నివాసంలో హోమియో వైద్యశాల నిర్వహిస్తున్నారు. అయితే గత మూడు నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. దీంతో ఇటీవల ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాదు గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో మల్లు వెంకటేశ్వర్లు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయనకు గత మూడు రోజుల క్రితం గుండెపోటు వచ్చింది. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించి మంగళవారం ఉదయం ఆరు గంటల కు తుది శ్వాస విడిచారు

## బోడెంపూడి ట్రస్ట్ ఔదార్యం.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్ :/**
రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామానికి చెందిన నీలం రుక్మిణమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బోడెంపూడి ట్రస్ట్ చైర్మన్ బోడెంపుడి రాజా రుక్మిణమ్మ కు 25 కేజీల బియ్యం సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు కాంగ్రెస్ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు సీతారాములు అమరం అప్పారావు లక్ష్మీనారాయణ చెరుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి13/ అక్షరం న్యూస్ :/**
తెలంగాణ పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం నగర కార్పొరేటర్ కమర్తపు మురళిని మంగళవారం ఆయన నివాసంలో రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది నాగరాజు పొన్నం యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజ సమస్యలు పరిష్కరించే కమర్తపు మురళి పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులు కావటం సంతోషకరమైన విషయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.



## ఖమ్మం డీసీసీబీ చైర్మన్ గా రావూరి సైదుబాబు....?



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి13 /అక్షరం :/
ఖమ్మం డీసీసీబీ చైర్మన్ రేకుల నాగభూషణంపై కాంగ్రెస్ చెందిన డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. కోర్టు కూడా పిటిషన్ డిస్మిస్ చేసింది. ఇక చైర్మన్ నియామకంపై జిల్లా వ్యాప్తంగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడునుంది. సొసైటీ డైరెక్టర్ గా కొనసాగుతున్న సైదుబాబుని నియమించాలని కసరత్తు చేస్తున్నట్లు సమాచారం . కూరాకులనుపదవి నుంచి దింపడంలో సైదుబాబు కీలకంగా వ్యవహరించారు. నాగభూషణం స్థానంలో అదే సొసైటీ డైరెక్టర్ గా ఉన్న రావూరి సైదుబాబు వెంకటాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ ఎన్నుకోనున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. డీసీసీబీ చైర్మన్ రేసులో ఇప్పటికే ఆ బ్యాంక్ డైరెక్టర్లుగా తుపాకుల ఎలిగొండ స్వామి తుళ్లూరి బ్రహ్మయ్య ఉండగా తాజాగా రావూరి సైదుబాబు పేరు ప్రధానంగా వినిపిస్తోంది.

## వరంగల్ మహానగర అభివృద్ధికై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన. వరంగల్ పార్లమెంట్ ఆస్పరెంట్ ఎంపీ అనంద్ కుమార్



**హన్మకొండ జిల్లా /వేయిస్తాంబాల గుడి /అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ జిల్లాకి కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలనీ,ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పట్టణాభివృద్ధి లక్ష్యాలను త్వరలోనే నేర్చే విధంగా బిజెపి ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాకు అవసరమైన నిధులు కేటాయించి రాష్ట్రం పట్ల నిబద్ధతను నిరూపించుకోవాలని వరంగల్, కూడా అభివృద్ధి కొరకై 1000కోట్లు కేటాహించాలి అని మంగళవారం వేయి స్థాంభాల గుడి వద్ద కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందజేసిన లిసెయింట్ పాల్స్ స్కూల్స్ అధినేత,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్,వరంగల్ పార్లమెంట్ అస్పరెంట్ ఎంపీ అనంద్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బంక సరళ,మాజీ గ్రంధాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇ. వి శ్రీనివాస్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## చలో నల్గొండ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ నదీ జలాలను కేంద్ర ప్రభుత్వానికి అప్పనంగా అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్గొండలో చేపట్టిన సభకు రంగారెడ్డి జిల్లా బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అనుభవ రాహిత్యంతో సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణ ప్రాంతం నేడు ఎడారిగా మారే పరిస్థితి నెలకొందన్నారు. సభకు తరలి వెళ్లిన వారిలో మాదూరి ప్రభాకర్ రెడ్డి, జీవందాస్, డిడి రమేష్, మోహన్ రావు, రామకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక చొరవ : కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా చొరవ చూపడం జరుగుతుందని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ గున్నాల అమరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని అంగన్వాడి పిల్లలకు విటమిన్ ఏ చుక్కలు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విటమిన్ ఏ లోపం వల్ల చిన్నారులు చూపు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులకు విటమిన్ ఎ చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నిత్యకళ్యాణం పచ్చ తోరణంగా కల్పవృక్ష సాలగ్రామ ఆశ్రమం

ప్రతి నిత్యం ముడుపులు కట్టి పూజలు చేస్తున్న భక్తులు...

భజనలు కీర్తనలతో భక్తజన సంద్రం గా మారిన కల్పవృక్ష ఆశ్రమం....





**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
ప్రతి నిత్యం భక్తులతో కోలాహలంగా ఉంటుంది కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం.ప్రతి రోజు స్వామి వారికి ముడుపులు కడుతూ తరిస్తున్న భక్తులు ఎందరో వివిధ ప్రాంతాల నుండి వస్తున్న భక్తులతో ఆశ్రమం పండుగ వాతావరణంలా ఉన్నది.ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ ఇక్కడ ప్రతి రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయని స్వామి వారికి విశేషమైన అభిషేకం ప్రతి నిత్యం ఉంటుందని ఆ అభిషేకం తీర్థం కొరకు ప్రతి నిత్యం భక్తులు పోటీ పడుతూ వస్తుంటారని అన్నారు. అలానే ఇక్కడ స్వామి వారిని ముడుపు కట్టి పూజిస్తే కోరికలు నెరవేరుతాయానే విశ్వాసం తో వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారనిఅన్నారు. అంతేకాకుండా ఈరోజు హైదరాబాద్ నుండి వచ్చిన రామ దండు భజన మండలి వారు భజనలు కీర్తనలతో భక్తులకు నూతన ఉత్సాహం నింపడం జరిగినదని అన్నారు. ప్రతి మంగళవారం మరియు శనివారములలో విశేషం గా జరిగే అభిషేకం కొరకు భక్తులు ఒకరోజు ముందుగానే వచ్చి ఆశ్రమం లో బస చేస్తూ స్వామి వారి పూజల్లో పాల్గొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో నీటి సమస్యల పరిష్కారానికి చొరవ : పూలపల్లి కృష్ణారెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగిర్ నీటి సమస్యలు తీర్చడానికి చేపట్టిన మిషన్ భగీరథ పనుల్లో భాగంగా అత్తాపూర్ నుండి పీ అండ్ టీ కాలనీ మీదుగా రావలసిన వాటర్ పైప్ లైన్, రోడ్డు నిర్మాణ పనుల కారణంగా ఆగిపోవడం జరిగిందని స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక నాయకుల అలసత్వం కారణంగా ఇన్ని సంవత్సరాలు రోడ్డు నిర్మాణ పనులు నత్త నడకన సాగాయన్నారు, గత రెండు సంవత్సరాలుగా రిజర్వాయర్లు నిర్మించిన నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ఈ మేరకు పనుల స్థితిని తెలుసుకునేందుకు వెళ్లడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా పూర్తిచేసి సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయి పైప్ లైన్ పని మొదలవుతుందని కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు త్వరితగతిన బ్రిడ్జి పనులు పూర్తి చేసి నీటి కష్టాలు రాకముందే వాటర్ పైప్ లైన్ పనులు పూర్తి చేస్తే బండ్లగూడకు నీటి సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, తలారి ప్రేమ్ కుమార్, రాంప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి16 సందర్భంగా జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయండి.

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి

**భద్రాద్రి కొత్తవుడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
పట్టణంలో జరిగిన హమాలీ జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక ,కర్షక ,వ్యవసాయ కార్మికుల ,యొక్క హక్కులను కాల రాస్తున్నందున ప్రభుత్వ పరిశ్రమలన్నీ ప్రైవేటీకరిస్తున్నందుకు హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయని కారణంగా అనేకమంది కార్మికులు పనులు లేక పస్తులు ఉంటున్నారని వారికి ఎటువంటి ఉపాధి దొరికే పరిస్థితులు కనబడటం లేదని బిజెపి అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో కార్పొరేట్ల ఆస్తులు విపరీతంగా పెరుగుతున్నాయని దానికి సమానంగా పేదల కష్టాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని కనీస వేతనాలు అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మరలా ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం గానీ గెలిస్తే ప్రజల మధ్య వ్యత్యాసాలు ఏర్పడతాయని కావున రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి దించాలి అంటే ఈ నెల 16 తేదీ జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక గ్రామీణ బంధును జయప్రదం చేయాలని దానికి భద్రాచల పట్టణంలోని ప్రజలందరూ వ్యాపారులు ,రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, అందరూ సహకరించాలని ఆ రోజు జరిగే గ్రామీణ బంద్ ని జయప్రదం చేయాలని నిరసనగా జరిగే ర్యాలీని కూడా జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు సాయి, శ్రీను ,సత్యం, నాగయ్య, వెంకట్రావు, నరసింహారావు,గోపి అనేకమంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు



# జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ బాలికలు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్ :**
ఎన్.టి.ఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల బాలికలు తమ సత్తా చాటి ఉత్తమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఐఐటీలో ప్రవేశం కోసం జేఈఈ మెయిన్ పరీక్షకు హాజరైన కేలోత్ సాహితి 76.75 శాతం మార్కులు, భూక్య నిహారిక 57.39 శాతం మార్కులు కైవసం చేసుకుని ఐఐటీ సీట్లు సాధించేందుకు మార్గం సుగమం చేసుకున్నారు.జేఈఈ మెయిన్స్ లో చక్కని మార్కులు సాధించిన ఈ విద్యార్థినిలను మంగళవారం కళాశాలలో జరిగిన సమావేశంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మాగంటి రమేష్ బాబు అభినందించారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఏటా ఇంటర్ ఫలితాల్లో తమ లిటిల్ ఫ్లవర్స్ బాల బాలికలు తమ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకుంటున్నారని, అలాగే జేఈఈ మెయిన్స్ లో కూడా తమ కళాశాల విద్యార్థినిలు దేశస్థాయిలోనే ఉత్తమ మార్కులు కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఇందుకు తర్ఫీదునిచ్చిన అధ్యాపక బృందాన్ని వారు ఎంతగానో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మ్యాథ్స్ అధ్యాపకులు బషీరు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రమాదేవి బదిలీని వెంటనే నిలిపివేయాలి

**రాములవారి గుడి అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు**
**దేవస్థానం మరింత ముందుకు పోవాలంటే రమాదేవి బదిలీ ఆపాలి**
**భద్రాచలం పట్టణంలో నిరసన వ్యక్తం చేసిన స్థానిక వాస్తవ్యులు ..రామభక్తులు**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎల్ రమాదేవి బదిలీ ఉత్తర్వులు తక్షణమే నిలుపుదల చేయాలని రమాదేవిని ఇక్కడే కొనసాగించాలని భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం స్పెషల్ జీవో తీసుకువచ్చి రమాదేవి ని కార్యనిర్వహణ అధికారిగా కొనసాగించాలని స్థానిక అంబేద్కర్ సెంటర్లో భద్రాచలం పట్టణ వాస్తవ్యులు రామభక్తులు ప్ల కార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుండి దేవస్థానం ఆదాయ మార్గాలు పెంచడం కొరకు విశేష కృషి చేశారని రామ భక్తులకు యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించడంలో ఈవో రమాదేవి సఫలం చెందిందని కేవలం కొంతమంది పైరవీల ద్వారా ఈవోని బదిలీ చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు..ఈ కార్యక్రమంలో పట్టణ వాస్తవ్యులు ఆకోజు సునీల్ కుమార్. భీమవరపు వెంకటరెడ్డి. రామోజు రాముడు. గాదె మాధవరెడ్డి.కోలా రాజు. మరెడ్డి శివాజీ. ఎస్ వి ఎస్ నాయుడు. ఏడుకొండలు . బాబీ.లోకేష్. శివ. దానియేలు ప్రదీప్. రాంరెడ్డి. శివప్రసాద్. గురవయ్య. విశ్వనాద్. అనిల్. తిరుమల రావు. ముద్దా పిచ్చయ్య.%ఖుజ% రావు.దాసరి శేఖర్ తదితరులు ఉన్నారు

# రామాలయ ఈఓ బదిలీ అర్థరహితం : టిడిపి నేత అజీమ్



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ :**
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోగా సంవత్సర కాలం పాటు పనిచేసిన ఈవో యల్ రమాదేవి... పనితీరు భేష్ గా ఉందని. తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎస్ కే అజీమ్ పేర్కొన్నారు. ఈవో రమాదేవి పనితీరు ప్రశంసనీయమన్నారు. ఆలనా పాలన కరువైన రామాలయం కు..పెద్దదిక్కుగా వ్యవహరించి ఆలయ పరిపాలనను తీర్చిదిద్దిన ఘనత ఈఓ ఎల్ రమాదేవి కే దక్కిందన్నారు.
ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చి... ఆలయ అభివృద్ధికి ఈవో రమాదేవి చేసిన సేవలు మర్చిపోలేనివి అన్నారు. ఇప్పుడిప్పుడే ఆలయ అభివృద్ధి సాధ్యమవుతున్ననే పద్యంలో.. ఈవో రమాదేవిని మార్చటం... ఆలయ అభివృద్ధికి విఘాతమన్నారు.పాలకమండలి లేకపోయినా, ఓ మహిళ అధికారిని అయినప్పటికీ, ధైర్యంగా ముందుకు సాగి... భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రక్షాళనకు నడుంబిగించిన.... గొప్ప ఈవో రమాదేవి అన్నారు. ఇటువంటి చక్కని అధికారిని ప్రోత్సహించాలని, మరికొంత కాలం పాటు ఈవో రమాదేవిని కొనసాగిస్తే... ఆలయ అభివృద్ధి బాట పడుతుందని, ఆ నమ్మకం తమకు ఉందని తెలిపారు.
ఆలయాన్ని భ్రష్ట పట్టిస్తున్న కొంతమంది ఉద్యోగులను, పక్కన పెట్టడమే కాకుండా.... అవినీతి ఉద్యోగుల ఆగడాలను చెండాడి భద్రాద్రి రాముని ప్రతిష్టతకు... వన్నెతెచ్చిన ఈవో రమాదేవి అని ఆయన పేర్కొన్నారు.... తక్షణమే ఈవో రమాదేవి బదిలీని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# భద్రాచలం త్రివేణి పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఫిబ్రవరి 13 /అక్షరం న్యూస్ :**
త్రివేణి పాఠశాలలో చదువుతున్న లోహిత్ కుషాల్ పదవ తరగతి మరియు చరణ్ నాయక్ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఆరెంజ్ గ్లోబల్ ఒలంపియాడ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జంగాల మంజుల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు పాఠశాలలో జరిగే పోటీలలోనే కాకుండా జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీలలో బహుమతులు సాధిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ విద్యార్థులను అభినందించారు



# ప్రేమికులకు మనోధైర్యం ఉండాలి

**నేడు ప్రేమికుల దినోత్సవం**







**ఖమ్మం, ఫిబ్రవరి 13**
రెండక్షరాల పదం ప్రేమ! రెండు హృదయాల స్పందన ప్రేమ! రెండు మనసుల్లో చెరిగిపోని మధుర జ్ఞాపకం ప్రేమ! నీకు నేనున్నానని, తోడుగా నిలిచేది ప్రేమ! కష్టాల్లోనూ, సుఖాల్లో, వెన్నంటి ఉండేది ప్రేమ! అలాంటి స్వచ్ఛమైన ప్రేమ పొందేందుకు రెండు హృదయాలు ఎప్పుడూ పరితపిస్తుంటారు. అటువంటి స్వచ్ఛమైన ప్రేమ ఉన్నవారు పెళ్లయిన తర్వాత ఒకరి అభిప్రాయాలు ఒకరు గౌరవించుకుంటూ ముందుకు వెళితే వారి జీవితాలు ఎంతో మధురంగా ఉంటాయి. నిజమైన ప్రేమ కలకాలం ఉంటుందని, అనేక మంది ప్రముఖుల తో పాటు ప్రేమ వివాహాలు చేసుకొని పిల్లాపాపలతో సుఖసంతోషాలతో జీవిస్తున్న వారు వేలంటైన్స్ డే సందర్భంగా పలువురు ప్రేమికులు తమ అనుభవాలను నేటి తరాలకు తెలిపారు. ప్రేమ ప్రేమికులను గమ్మత్తయిన మత్తులో ముంచెత్తుతూ, ఆశల పల్లకిలో, విహరింప చేస్తుందని, కొందరు చెప్పగా, ప్రేమ ఊబి లాంటిదని, అందులో చిక్కుకున్నవారు బయట పడటం కష్టమని, మరి కొంతమంది చెబుతున్నారు. ప్రేమ అనేది అద్భుతమైన అపూర్వమైన భావన. ఇది కులమతాలకు, ధనిక, పేద, వర్ణ, వయస్సు తారతమ్యాలకు, భాషా ప్రాంతాలకు, సంస్కృతి సాంప్రదాయాలకు, అతీతమైనదని, ఇంకొందరు చెబుతున్నారు. ప్రేమికులకు కావాల్సింది అందం, ఆకర్షణ కాదు మనోధైర్యం ఎంతో ముఖ్యమని పలువురు మేధావులు చెబుతున్నారు. కానీ ప్రస్తుతం ప్రేమ పేరుతో యువత అమ్మాయిలకు ఇష్టం లేకపోయినా, ప్రేమను నిరాకరించినా, అమ్మాయిలపై యాసిడ్ దాడి, లైంగిక దాడి, హత్యలు చేయటం, లేదా ఆత్మహత్యలు చేసుకోవడం లాంటి ఉన్మాద చర్యలు జరుగుతున్నాయి. తల్లిదండ్రులకు ఇష్టం లేని పెళ్లి చేసుకున్న జంటలను పరువు హత్యలు చేస్తున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి. మానసిక పరిపక్వత కలిగిన ప్రేమ గెలిచినా, ఓడినా, మధురంగా, మరపురానిదిగా ఉంటుందని, వారు జీవితం కచ్చితంగా భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది.

# మల్లు వెంకటేశ్వర్లుకి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం దంపతులు

**మల్లుకు ఘన నివాళులర్పించిన ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి**



వైరా ఫిబ్రవరి 13 : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,సతీమణి నందిని విక్రమార్క తో పాటు ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, వైరాలోని డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు భౌతిక గాయాన్ని సందర్శించి మంగళవారం ఘనమైన నివాళులర్పించారు.తొలుత వైరా మండలం స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు,మల్లు రవి చేరుకొని రేపు జరగనున్న సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అంత్యక్రియల ఏర్పాట్లు జరగనున్న వ్యవసాయ క్షేత్రాన్ని వారు పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు భౌతిక గాయాన్ని వైరాస్వగృహానికి తరలించటంతో వారు వెంకటేశ్వర్లు భౌతిక గాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క దంపతులు మల్లు వెంకటేశ్వర్లు భౌతిక గాయం వద్ద కంటతడి పెట్టారు.సోదరుడు ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి సోదరుడు వెంకటేశ్వర్లు భౌతిక గాయానికి నివాళులర్పించారు. రేపు ఉదయం 9 గంటలకు స్వగ్రామం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డాక్టర్ మల్లు రవి అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబీకులు తెలియజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దంపతులతో పాటు మల్లురవి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తును ఏసిపి రహిమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.నివాళులర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ నాయకులు బి రాజా పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# భర్త మందలించాడనే కోపంతో ఇంటినుంచి వెళ్లిపోయిన భార్య.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 12/అక్షరం న్యూస్. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ఎర్రమన్ను కుచ్చ కాలనీకి చెందిన పోతా యిపల్లి పద్మ భర్త మందలించాడనే కోపం తో ఇంటి నుంచి వెళ్లిపోయిందని మంగళ వారం భర్త శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ లో ఫి ర్యాదు చేసినట్లు బి మహేష్ ఒక ప్రకటన లో తెలిపారు ఎర్రమనుకుచ్చ ప్రాంతంలో నివసిస్తున్న పోతాయిపల్లి శ్రీనివాస్ అతని భార్య పద్మ కు 2004లో వివాహం జరిగిన ట్లు వీరికి ఇద్దరుకూతుర్లు సంతానంభార్యా భర్తలు వ్యవసాయంతో పాటుకూలిపని చే సుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఇటీవల ఆస్తి పంపకాల విషయంలో పోతాయిపల్లి శ్రీనివాస్ తల్లి కోడలు పద్మతో గొడవ జరి గింది ఈ విషయం తెలుసుకున్న భర్త పో తాయిపల్లి శ్రీనివాస్ భార్య పద్మను ఆస్తి పంపకాల విషయంలో జోక్యం చేసుకోవ ద్దని తన భార్యనుమందలించాడు దాంతో రోజు మాదిరిగానే వ్యవసాయం పనికి వెళ్లి వచ్చి రాత్రి పడుకొని తెల్లవారి లేచి చూసే సరికి భార్య పద్మ కనబడకుండా పోవడం తో చుట్టుపక్కలంతా వెతికి భర్త నరేష్ మంగళవారం ఉదయం పోలీసులకు ఫి ర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# తప్పు చేశారు కాబట్టే మోహం చాటేశారు


**మంత్రి దుద్దిళ్ల**



మేడిగడ్డ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని మండిపడ్డారుమంత్రి శ్రీధర్ బాబు. తప్పు జరిగింది కాబట్టే బీఆర్ఎస్ నేతలను ఆహ్వానించినా మొహం చాటేశారని ఎద్దేవా చేశారు. వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయనే రాలేదని సెటైర్ వేశారు. అవినీతితో కట్టిన కాళేశ్వరం కాబట్టే కుప్పకూలిందని, దానితో పాటు కెసిఆర్ ప్రభుత్వం కూడా పోయిందని అన్నారు..మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైల్‌లో ఎన్నో లోపాలు ఉన్నాయని అన్నారు. డిజైల్ లోపాల గురించి ఆనాడే తాను కేసీఆర్‌కు చెప్పానని గుర్తుచేశారు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ ప్రధానమైనదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీలో నీరు నిలుస్తేనే ఎక్కడికైనా ఎత్తిపోసేది అని అన్నారు. కానీ, ప్రస్తుతం ఇక్కడ నీరు నిలిచే పరిస్థితి లేదని తెలిపారు. మిగతా జలాశయాలకు నీటిని ఎలా ఎత్తిపోస్తారు? అని ప్రశ్నించారు.

# పవర్ కు ఫుల్ డిమాండ్

**భారీగా విద్యుత్ వాడకం**



మండుతున్న ఎండలతో గ్రేటర్‌లో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగింది. ఫిబ్రవరి మొదటి వారం నుంచే రికార్డు స్థాయిలో ఎండల తీవ్రత ఉండడంతో అదే స్థాయిలో కరెంటు వినియోగం పెరుగుతోంది. ఈ నెల 8న 65 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగిందని అధికారులు తెలిపారు. అదే సమయంలో గతేడాది ఫిబ్రవరిలో 55 మిలియన్ యూనిట్లకు మించలేదన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే రికార్డు స్థాయిలో ఉందని, ఇలానే ఉంటే 70 మిలియన్ యూనిట్లు దాటే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

కొత్త కనెక్షన్లు కూడా కారణమే..

గతేడాది ఏప్రిల్-మే నెలల్లో అత్యధికంగా 80 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైతే ఈసారి మాత్రం మార్చి, ఏప్రిల్ నెలల్లో దాన్ని అధిగమించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. విద్యుత్ వినియోగం గణనీయంగా పెరగడానికి ఎండల తీవ్రతకు తోడు కొత్త కనెక్షన్లు కూడా మరో కారణమన్నారు. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో కొత్త ఇండ్ల నిర్మాణాలతో పాటు భారీ హౌసింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమలు, వ్యాపార కార్యకలాపాలు పెరుగుతుండడంతో విద్యుత్ డిమాండు వేసవి సీజన్‌లో అత్యధికంగా నమోదవుతున్నదని తెలిపారు. డిమాండుకు అనుగుణంగానే సరఫరా చేసేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ క్షేత్ర స్థాయిలో వేసవి కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మానుకోటలో మిర్చి రైతుల ఆందోళన

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 : మిర్చి కాంటా ఆలస్యం అవుతోందని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. నాలుగు రోజులైనా మిర్చి కాంటాలు వేయడం లేదని, మార్కెట్ అధికారులను అడిగితే పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యాపారులు మార్కెట్‌కు వచ్చిన మిర్చికి కొన్ని బస్తాలకు మంచి ధర నిర్ణయించి మిగతా వాటికి తక్కువ రేటును నిర్ణయించడటం సరికాదని అన్నారు. ఖమ్మం, వరంగల్ మార్కెట్లలో మిర్చికి రూ. 21 వేల నుంచి రూ.22 వేల ధర పలికితే, మహబూబాబాద్ మార్కెట్‌లో మాత్రం రూ.18 వేల నుంచి రూ.19 వేలు మాత్రమే వస్తున్నదని ఆవేదన చెందారు.



## ఆలయ అభివృద్ధి కోసం విరాళం



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-

మండలంలోని స్తంభంపెల్లి గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం పాదం రాజమౌళి జయవ్వ దంపతులు 50 000/- రూపాయలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ రాజమౌళి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## లోకేష్ యాదవ్ జన్మదిన వేడుకలు...



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం రంగం బంజర్ గ్రామంలో టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు చేసిన లోకేష్ యాదవ్ కు వారు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యాదవ్ యూత్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సైనిక్ సంక్షేమ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్ గౌతమ్





ఖమ్మం /తల్లాడ ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్)

సైనిక సంక్షేమ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, సైనిక సంక్షేమ భవన నిర్మాణ పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భవనంలో విద్యుత్, టైల్స్, కలరింగ్ పనులు చేయాల్సి ఉందని, పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. మూడో అంతస్తు నిర్మాణానికి, లిఫ్ట్ కొరకు టెండర్ ప్రక్రియ చేపట్టి, మూడు రోజుల్లో పూర్తిచేయాలన్నారు. నిర్మాణాన్ని మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కె. శ్రీరామ్, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ డిఇ రాందాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ బావిలో పడిన అడవి పందులు

**రక్షించిన అటవీ శాఖ అధికారులతో పాటు గ్రామస్థులు**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్). ఫిబ్రవరి 13: మండలంలోని మేకలగట్టు గ్రామ సమీపంలో ఖిలాషాపూర్- మచ్చుపహాడ్ రోడ్డు పక్కన ఉన్న వేల్పుల లక్ష్మికి చెందిన నీళ్లు లేని వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడిన ఏడు అడవి పందులను అటవీ శాఖ అధికారు వలలతో షాటు గ్రామస్థులు మంగళవారం సురక్షితంగా రక్షించారు. రక్షించిన అడవి పందులను స్థానిక పశు వైద్యాధికారి దీపక్ వద్దకు తీసుకెళ్లగా, వాటిని పరిక్షించిన వైద్యాధికారి అవి ఆరోగ్యంగానే ఉన్నాయని తెలిపారు. దీంతో వెంటనే ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఆర్.కొండల్ రెడ్డి, డిప్యూటీ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ మహ్మద్ ఇజాజ్ ఆహ్మద్ వాటిని రఘునాథపల్లి దొడ్డిగుట్ట అటవీ ప్రాంతంలో వదిలి వేశారు.

## రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అన్ని ఎంపి స్థానాలను కైవసం చేసుకుంటుంది...

- పెద్దపల్లిలో నేడు ఎన్నికల కేంద్ర కార్యాలయంప్రారంభం
- బిజెపి సీనియర్ నేత మెరుగు హనుమంతు గౌడ్ క్యాతం వెంకటరమణ.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్:

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందని బిజెపి సీనియర్ నాయకులు మెరుగు హనుమంతు గౌడ్ క్యాతం వెంకటరమణలు అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జరిగే ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించేందుకు మూడు జిల్లాల కోఆర్డినేటర్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు బస్సుయాత్ర ప్రారంభించారని ముతోల్లో ప్రారంభమైన బస్సు యాత్ర క్లస్టర్ లోని పెద్దపల్లి జిల్లా ఆదిలాబాద్ జిల్లా నిజామాబాద్ జిల్లా ల మీదుగా ఈనెల 23 25న పెద్దపల్లి ఏడు అసెంబ్లీ స్థానాలు ముఖ్య ప్రాంతాల్లో యాత్ర కొనసాగి పెద్దపల్లి జిల్లా లో ముగుస్తుందని వారన్నారు. బిజెపి పార్టీ కష్టపడి పనిచేసే కార్యకర్తలను నాయకులను గుర్తించి పెద్దపల్లి పార్లమెంటు నుండి ఎంపీ టికెట్ పార్టీకి కష్టపడుతున్న వారికే ఇవ్వాలని వారు అధిష్టానాన్ని రాష్ట్ర అధ్యక్షుడి ని కోరారు. ఈ విలేకరుల సమావేశం లో బిజెపి నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, క్యాతం వెంకటరమణ, పెద్దపల్లి రవీందర్, సులువా లక్ష్మీ నరసయ్య, సమ్మయ్య యాదవ్, జక్కుల నరహరి, శీతకారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిఎం చింతల శ్రీనివాస్





గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్:

గోదావరినది పరివాహక ప్రాంతం లో జరుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనుల గురించి సింగరేణి సంస్థ ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న పలు ఏర్పాట్లను మంగళవారం ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జియం మాట్లడుతూ సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా సహాకారముతో భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో భక్తులకు త్రాగునీటి సౌకర్యం, అమ్మ వార్ల దర్శనానికి వెళ్ళు భక్తులకు ప్రత్యేక బ్యారికేడ్స్, విద్యుత్తు సౌకర్యం, స్నాన గట్టాలు పరిసర ఆలయ ప్రాంగణమంతయు లైటింగ్ తదితర ఏర్పాట్ల కోసం సంబందిత అధికారులతో పర్యవేక్షించారు. గోదావరి నదిలో నీరు నిండుగా ఉండటం వలన జాతర జరుగు సమయంలో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకు కనీస అవసరాలు కల్పించాలని తాత్కలిక మౌళిక వసతులు కల్పించి త్వరితగతిన కెటాయించిన పనులను పూర్తి చేయాలని సంబధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, డిజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్, డి.వై.ఎస్సి వసంత్ కుమార్, సీనియర్ సెక్యురిటి అధికారి వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కోళ్ల యేసయ్య.**



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 13(, అక్షరం న్యూస్).

ప్రజాసంఘాల ఏఐటియుసి, బి కే ఎం యు, ఏఐకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్ లో మంగళవారం కార్యకర్తల సమావేశం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షతన జరిగింది, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన4 లేబర్ కోడులు కార్మిక దోపిడి సాధనాలని అన్నారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కోళ్ల యేసయ్య ,పాల్గొని మాట్లాడుతూ కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు తమతమ సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన దేశ వ్యాపితంగా కార్మిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని కార్మిక నాయకత్వానికి పిలుపునిచ్చారు ,ఈ సందర్భంగా కార్మిక నాయకత్వం ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారులకు వచ్చినప్పటికీ నుండి కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని ధరల పెరుగుదలను అనుగుణంగా కార్మికులకు జీతాలు పెరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తుందని, ఫిబ్రవరి 16న జరిగే దేశార్తో సమ్మెలో కార్మికులు గ్రామ రైతు సంఘాల కార్మికులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి కృష్ణ జి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి రవీందర్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చినపాగ శ్రీనివాసులు, హమాలీ సంఘం సంఘం జిల్లా నాయకులు వాడాల బాల పీర్ తదితరులు పాల్గొన్నారు,

## స్పాట్ వాల్యుయేషన్ నగదు విడుదల కు కృషి చేసిన జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు

**టిపి.జెఎల్.ఏ పోరాట ఫలితమే స్పాట్ వాల్యుయేషన్ నగదు విడుదల**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.13/అక్షరం న్యూస్బీ తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ పోరాట ఫలితంగానే స్పాట్ వాల్యుయేషన్ నగదు విడుదల అయిందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్ అన్నారు. ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ చేపట్టిన వారికి అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడం తోనే, నిధుల వుడుదలయ్యాయని ,నిధులు విడుదలకు సహకరించిన మంత్రులకు రుణపడి ఉంటామన్నారు. వేసవి ఎండలను లెక్కచేయక, సౌకర్యాలు ఉన్నా లేకున్నా పని చేసిన తమకు, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. తమకు న్యాయం చేయాల్సిందిగా అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ, ఫలితం లేకుండా పోయిందని, నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో, స్పాట్ వాల్యుయేషన్లో పనిచేసిన వారికి రావలసిన నగదు విషయమై మంత్రులకు, అధికారులకు వివరించగానే నగదును విడుదల చేయటం ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా స్పాట్ వాల్యూషన్ విడదలకు సహాయ సహకారం అందించిన గౌరవ మంత్రులకు, ప్రభుత్వ అధికారులకు, తెలంగాణ ప్రైవేట్ జూనియర్ లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపి.జెఎల్.ఏ రాష్ట్ర అధ్యక్షులు పరసా రమేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోటపోతుల మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిఎచ్. ప్రభాకర్, పి. శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి. ప్రభుచౌదరి, బి. నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మంజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకారపు కృష్ణ, బి.లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కంటిపుడి శ్రీను, అడ్వైజర్ పి.ప్రమోద్ కుమార్, కార్యవర్గ సభ్యులు, మల్లికార్జున శర్మ, మధు, నరేష్,ఎస్ఎస్ఆర్, సతీష్, రాఘువ, సత్యారాం, శేషాచార్యులు, కొత్తగూడెం సంతోష్ ఆర్కే, విజయలక్ష్మి, సుజాత, రూపా, పద్మ,నాగరాణి, కవిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య యాత్రకి రామగుండం నుండి బయలుదేరిన స్పెషల్ ట్రైన్

**జెండా ఊపి ట్రైన్ ప్రారంభించిన బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్:

అయోధ్య బాలరాముడిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు కేంద్రప్రభుత్వం బుధవారం ఆస్తా స్పెషల్ ట్రైన్ ని ఏర్పాటు చేసింది. మంగళవారం రామగుండం రైల్వేస్టేషన్లో అయోధ్య కు శ్రీ బాల రాముని దర్శనం కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రైన్ ఆస్తా ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్,రామగుండం నియోజక వర్గ బీజేపీ ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్య రాణి జెండా ఊపి ట్రైన్ ని ప్రారంభించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలోని భక్తులు రామగుండం నుండి అయోధ్య దర్శనానికి నిన్న రాత్రి బయలుదేరడం జరిగింది. అయోధ్య దర్శనానికి వెల్తున్న భక్తులకి రామగుండం రైల్వేస్టేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైల్వే అధికారుల సహాయంతో బిజేపి నాయకులు ప్రత్యేక ఎర్పాట్లని చేశారు. మహిళల కోలాటాలు,భక్తి పాటలతో రైల్వేస్టేషన్ ప్రాంతమంతా శ్రీరాముడి నామస్మరణంతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తోట కుమార స్వామి,కొండపర్తి సంజీవ్, సుల్వ లక్ష్మినర్సయ్య, మహావది రామన్న, మిట్టపల్లి సతీష్,పైతరి రాజు, నవీన్, రాకేష్,బరుపటి నారాయణ,సుమంత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేటిపిఎస్ 7వదశ కోల్ ప్లాంట్ ను సందర్శించిన టి.ఎస్ జెన్కో డైరెక్టర్ బి.లక్ష్మయ్య

**విద్యుత్ ఉత్పత్తిలో ఇంజనీర్లు మరియు కార్మికులు సమిష్టిగా కృషి చేయాలి బి.లక్ష్మయ్య**

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.13/అక్షరం కేటిపిఎస్ న్యూస్‌బీ కేటీపీఎస్ 7వ దశ కోల్ ప్లాంట్ ను మంగళవారం టీఎస్ జెన్కో డైరెక్టర్ బి.లక్ష్మయ్య సందర్శించారు. కేటీపీఎస్ ఏడవ దశ కోల్ ప్లాంట్ మరియు యూనిట్ సైడ్ స్విచ్ యార్డ్, మెయిన్ కంట్రోల్ రూమ్ సందర్శించిన డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ నుంచి నాణ్యమైన బొగ్గును ఇచ్చుటకై మాట్లాడడం జరిగిందని, విద్యుత్ ఉత్పత్తి చేయుటకు ఇంజనీర్స్ మరియు కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఈ కేటీపీఎస్ 7వ దశ పి. వెంకటేశ్వరరావు ఎస్.ఈ లు కోల్ ప్లాంట్ గుర్రం రాజ్కుమార్, ఎం శ్రీనివాసరావు, డి ఈ టెక్ ఎస్ఎన్ఎస్ శేఖర్, కోల్ ప్లాంట్ డీఈలు బి.హరిలాల్, సిహెచ్. శ్రీనివాసరావు ,కె.రాంబాబు ,ఏఈలు వై. వెంకటేశ్వర్లు ,బి.రవి, జి.శ్రీనివాస్ రావు తదితర ఇంజనీర్లు పాల్గొన్నారు.



**టి.ఎస్ జెన్కో డైరెక్టర్ బి.లక్ష్మయ్యకు**

**తెలంగాణ విద్యుత్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ 2024 క్యాలెండరు డైరీ అందజేత**

మంగళవారం కేటీపీఎస్ ఏడవ దశ సందర్శనకు వచ్చిన టీఎస్ జెన్కో డైరెక్టర్ బి. లక్ష్మయ్య ను కేటిపిఎస్ గెస్ట్ హౌస్ నందు టీఎస్ జెన్కో విద్యుత్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలుసుకుని టీఎస్ జెన్కో విద్యుత్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఉద్యోగులు క్యాలెండర్ మరియు డైరీ అందజేశారు .ఈ యొక్క కార్యక్రమంలో 7వ దశ సీఈ లు పి. వెంకటేశ్వరరావు,5,6 దశల ప్రభాకర్ రావు, సి ఈ ట్రైనింగ్ కే.శ్రీనివాస బాబు ఎస్.ఈ కోల్ ప్లాంట్, ఎస్.ఈ టోల్ ప్లాంట్ గుర్రం రాజ్ కుమార్, ఎం శ్రీనివాసరావు, టీఎస్ జెన్కో డిప్లమా ఇంజనీర్లు



అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ ఎస్. సీతారామరెడ్డి, అడ్వైజర్ బి.వేణుగోపాల్, కేటీపీఎస్ ఏడవ దశ జోనల్ సెక్రెటరీ శ్యాంసుందర్రావు, కేటీపీఎస్ 5 6 దశల జనరల్ సెక్రటరీలు పి. బ్రహ్మయ్య పాల్గొన్నారు. అనంతరం డిప్లమా ఇంజనీర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ టీఎస్ జెన్కో అభివృద్ధి కొరకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

## జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి చదవాలి కల్యాణ్ శర్మ



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.13/అక్షరం న్యూస్‌బీ యస్.ఏ. పరీక్ష మూల్యాంకన తనిఖీ మంగళవారం స్థానిక రామవరం సుభాస్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల యఫ్.ఏ పరీక్షల తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా తనిఖీ బృందం అధికారి కల్యాణ్ శర్మ ఉపాధ్యాయులకు విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థుల జీవితాల్లో పదవ తరగతి అతి ముఖ్యమైన మెట్టు అని. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి చదవాలని అన్నారు. మిగిలిన సమయాన్ని ప్రణాళిక బద్ధంగా, సబ్జెక్టు వైజ్ గా, చదివి స్కూల్ కు, జిల్లా కు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. తనిఖీ బృందంలో, నగేష్, హఫీజున్ శంకర్, మాధవీలత తారాచంద్ , వీరబాబు పాఠశాల కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ , ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను నల్ల బిల్లులు లైసెన్స్ ఫీజులు త్వరగా చెల్లించండి ఆర్ఎంసి కమిషనర్



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్: మరింత మెరుగైన సేవలందించడానికి ఇంటి పన్నులు, నల్లా బిల్లులు,లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ కోరారు.మరో కొద్ది రోజుల్లో 2023-24 ఆర్థిక న % శీ % వ త్సరం ముగియయనున్న నేపథ్యంలో పన్ను వసూళ్లలో పురోగతి సాధించడానికి స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. పన్నులు చెల్లించడానికి గడువు తేదీ దాటి పోయిన నేపథ్యంలో జరిమానా తో సహా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మొండి బకాయదారుల ఆస్తులు జప్తు చేయడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## వేయిస్తంభాల గుడి అభివృద్ధి కోసం కూడా నిధులు కేటాయించాలి... పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /అక్షరం న్యూస్ :వరంగల్ నగర అభివృద్ధకి మరియు వేయి స్థంబాల గుడి అభివృద్ధికి కోసం కూడా కు నిధులు కేటాయించాలని కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖా మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించిన జిల్లా కాంగ్రెస్ నేతలు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు హన్మకొండ హన్మకొండ వేయి స్థంబాల గుడిలో వేయి స్థంబాల గుడి కళ్యాణ మండప పనులను పర్యవేక్షించడానికి వచ్చిన కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖా మంత్రిని కలిసి నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించాడు.తెలంగాణలో హైదారాబాద్ తర్వాత రాష్ట్రంలో గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ 2వ అతిపెద్ద పట్టణం. ఇటీవల వరంగల్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందింది. ప్రజల అవసరాల కోసం మారుతున్నా కాలానికి అనుగునంగా ఇన్‌ఫ్రా, ప్రాథమిక పనులు మరియు అభివృద్ధి ఎంతో అవసరం. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 408 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించింది. అందుకోసం పర్యాటక రంగం , నీటి సరఫర, వరద సంబంధిత పనులను మెరుగు పరచడానికి వివిధ పథకాలలో నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అభివృద్ధి పనులను మెరుగు పరచడానికి అమృత్ పథకం కింద రూ. 630. కోట్లు, స్మార్ట్ సిటీ మిషన్ కపథకం కింద 230 కోట్లు, టూరిజం డెవలప్మెంట్ పథకం కింద 30 కోట్లు మరియు వరద సంభందిత పనులకు 300 కోట్లు వీలైనంత తొందరగా నిధులు కేటాయించాలని కోరాడు.ఆలయ ప్రధాన ద్వారం ఉత్తరం వైపు ఉన్న జాతీయ రహదారి నుండి 20 అడుగుల వెడల్పుతో అనుసంధానించబడి ఉంది మరియు దీనిని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ 2010, 2016 సంవత్సరాలలో రూ.12.00 కోట్లతో ఈ ప్రాంతాన్ని కవర్ చేస్తూ భూములను స్వాధీనం చేసుకుంది. 4400 చ.గ.లలో పచ్చదనం, పార్కింగ్, లైటింగ్, మరుగుదొడ్లు మరియు ఉత్తర ద్వారం. రూ.1.0 కోట్లతో సుందరీకరణ పనులు, లైట్లు, నృత్య కార్యక్రమాల వేదిక, సీటింగ్ బెంచీలు, పార్కింగ్ మరియు గ్రీనరీ, మరుగుదొడ్లు తదితర పనులు చేపట్టి పూర్తి చేశారు.గతంలో 2010, 2016 లో వేయి స్థంబాల గుడి వెడల్పు కార్యక్రమ అదే విధంగా వేయి స్థంబాల గుడికి యూనిస్కో గుర్తింపు తీసుకురావడానికి ఆలయం చుట్టూ 80 నిర్మాణాలు మరియు అభివృద్ధి కోసం మరియు 3 ఎకరాల భూమి సేకరణకు 50 కోట్లు అవసరం ఉంది.కావున వరంగల్ కూడా కు 50 కోట్ల నిధులను కేటాయించాల్సిందిగా కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖా మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, టిపిసిసి కార్యదర్శి ఈ.వి., శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎం.పి ఆనంద్, నాయిని లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు వివరించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 13. కేంద్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ ప థకాలపై ప్రజలకు వివరిస్తు. అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందని బిజేపి జిల్లా నాయకుడు కల్పగూరి ప్రభాకర్ అన్నారు. బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు గామ్ ఛలో.. బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో బీజేపి ప్రభుత్వం పేద ప్రజల అభ వన్నతి కోసం అమలు చేస్తున్న పథకాలపై మంగళవారం బూత్ స్థాయిలో గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరిస్తు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కల్పగూరి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వ హిళలకు ఉచితంగా గ్యాస్ పంపిణీ చేపట్టేందుకు ఉజ్వల యోజన, అలాగే పేదలకు ఉచిత వైద్యం అందించే ఆయుష్మన్ భారత్, పిఎం కిసాన్ విశ్వకర్మ యోజన, గరిబ్ కళ్యాణ్ యోజన పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు, కార్యక్రమంలో గుర్రం జంపయ్య, రంజిత్ గౌడ్, వెంకటేష్, ముప్పిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా సాగుతున్న గృహజ్యోతి పథకం ఆన్లైన్ నమోదు ప్రక్రియ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 13: రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు గల పేద ప్రజలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ఆన్లైన్ నమోదు ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. మండలంలోని మంగలిబండతండ గ్రామంలో విద్యుత్తు సిబ్బంది గృహజ్యోతి పథకానికి అర్హులైన వారికి సంబంధించిన ప్రజా పాలన దరఖాస్తు నెంబర్ తో పాటు ఆధార్ కార్డు, విద్యుత్తు సర్వీస్ నెంబరు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్లను మంగళవారం అనుసంధానం కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్తు సిబ్బంది వెంకటయ్య, ఉపేందర్ తో పాటు పంచాయతీ కార్యదర్శి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు ఆఫీసులో కామ్రేడ్ మొండన్నకు ఘన నివాళులు

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్:


గోదావరిఖని తిలక్ నగర్ లోని ఐఎఫ్టియు ఆఫీసులో కామ్రేడ్ మొండన్నకు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఐ ఎఫ్ టి యు,ఏఐఎఫ్ టి యు కే విశ్వనాథ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎం రాయ మల్లు,ఎల్ భీమన్న,మెట్టపల్లి కుమార్ నాయకులు కామ్రేడ్ మొండన్న సింగరేణిలో బదిలీ పిల్లర్ గా ఉద్యోగం చేస్తూ సింగరేణిలో బదిలీ పిల్లర్ల వట్టి చాకిరికి వ్యతిరేకంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు చేస్తున్న సమరసిల పోరాటాలను చూసి జి ఎల్ బి కే ఎస్ వైపు ఆకర్షితుడై అనేక వేజ్బోర్డు పోరాటాలకు నాయకత్వం వహించారు ఐదవ వేజ్ బోర్డు అమలు చేయాలని సమ్మె చేస్తున్న సమయంలో అరెస్టులకు రోటి చార్జీలకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుడు కామ్రేడ్ మొండన్న సింగరేణి కార్మిక హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడు మొండన్న చివరి శ్వాస వదిలేంతవరకు సింగరేణి కార్మిక వర్గం కోసం అహర్నిశలు శ్రమించి న నాయకుడు కామ్రేడ్ మొండన్న మరణం సింగరేణి కార్మిక వర్గానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమం లో ఈ రాజేందర్,ఎల్ భీమన్న,ఎస్ ప్రసాద్,కే సంపత్, సిహెచ్ శేఖర్ టి రత్నకుమార్,జి రాములు,మట్టపల్లి కుమార్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు.



# నాకు ఫోన్ చేసి మోదీ తిట్టారు

హైదరాబాద్,ఫిబ్రవరి13(అక్షరం న్యూస్)

ప్రముఖ బాలీవుడ్ నటుడు, బీజేపీ నాయకుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురైన విషయం తెల్సిందే. శనివారం ఉదయం ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కోల్‌కతాలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఇక ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో ఆయనను సోమవారం డిశ్చార్జ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఆయన కోలుకున్నారని తెలియడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మిథున్ చక్రవర్తికి కొంత రెస్ట్ అవసరమని వైద్యులు తెలిపారు. కానీ, మిథున్ చక్రవర్తి మాత్రం తనకు షూటింగ్ ఉందని, త్వరలోనే షూట్ లో పాల్గోవాలి అని చెప్పడం ఆయన పనిని ఎంత గౌరవిస్తారో తెలుస్తోంది. ఇక తాజాగా ఆయన ఆరోగ్యం గురించి మీడియా ముందు మాట్లాడారు. " నా ఆరోగ్యం ఇప్పుడు మెరుగ్గా ఉంది. నేను బాగానే ఉన్నాను. కాకపోతే కొన్ని ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి ఉంది. ఇకనుంచి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయదల్చుకోలేదు. ఇక రేపటి నుంచి నా పని మొదలుపెట్టాలి. నాకు షూటింగ్ ఉంది. అందులో



పాల్గొనాలి. ఇకపోతే హాస్పిటల్ బెడ్ పై ఉన్నప్పుడు ప్రధాని మోదీ నాకు ఫోన్ చేసి తిట్టారు. ఆరోగ్యం విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటావా అంటూ తిట్టారు" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం మిథున్ చక్రవర్తి వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇకపోతే ఈ మధ్యనే ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రకటించింది కేంద్రం. బాలీవుడ్‌లో 80, 90వ దశకాల్లో మిథున్ చక్రవర్తి హవా కొనసాగింది. 'అయాం ఏ డిస్కో డ్యాన్సర్' అంటూ ప్రేక్షకులపై చెరగని ముద్రవేశారు. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి బాలీవుడ్, బెంగాలీ సినిమాల్లో హీరోగా చేశారు. 100కి పైగా చిత్రాల్లో నటించిన ఆయన చివరిసారిగా బెంగాలీ చిత్రం 'కాబూలీవాలా'లో నటించారు. 'కశ్మీర్ ఫైల్స్' సినిమాలోనూ నటుడిగా ఆయన తన సత్తా చాటారు. శ్రీదేవి సరసన అనేక చిత్రాల్లో నటించిన ఆయన తెలుగులో 'గోపాల గోపాల' చిత్రంలోనూ నటించారు.

# అందుకే మొదటి భార్యతో విడిపోయాను

హైదరాబాద్,ఫిబ్రవరి13(అక్షరం న్యూస్)

సీనియర్ నటుడు సురేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోగా ఆయన నటించిన సినిమాలు అన్ని మంచి హిట్స్ అందుకున్నాయి. ఇక హీరోగానే కాకుండా విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎన్నో మంచి పాత్రల్లో కూడా నటించాడు. ప్రస్తుతం అన్ని భాషల్లో ఆయన మంచి పాత్రలను ఎంచుకొని కెరీర్ ను కొనసాగిస్తున్నాడు. ఇక వయస్సు పైబడడంతో కొద్దిగా చిక్కిపోయిన సురేష్.. అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో సురేష్ తన కెరీర్ తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకున్నాడు. సురేష్ కు 21 ఏళ్లకే పెళ్లి అయ్యింది. హరితా రెడ్డి అనే అమ్మాయిని సురేష్ వివాహం చేసుకున్నాడు. ఆమె వయస్సు అప్పటికి 18. ఆమె కూడా ఇండస్ట్రీలోనే ఉండేది. వీరికి ఒక బాబు. ఇక కొన్నేళ్ల తరువాత వీరు విడిపోయారు. ఆ తరువాత సురేష్.. దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడాడు. ఇకపోతే ఇప్పటివరకు ఆయన తన మొదటి భార్యకు ఎందుకు విడాకులు ఇచ్చాడు అనేది బయటపెట్టలేదు. ఈ ఇంటర్వ్యూలో ఆ విషయాలను పంచుకున్నాడు. " నా మొదటి భార్య పేరు హరితా రెడ్డి. ఆమెకు 18 ఏళ్ళు ఉన్నప్పుడే నాకు ఇచ్చి పెళ్లి చేశారు. ఆమెకేమో పై చదువులు చదువుకొని అమెరికాలో సెటిల్



అవ్వాలని ఉండేది. నేనేమో సినిమాలు అంటూ తిరిగేవాడిని. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవు. తన ఇష్టాన్ని నేను గౌరవించాను. ఆమె చదువుకొని అమెరికాలో సెటిల్ అయ్యింది. విడాకులు తీసుకున్నాకా అక్కడే రెండో పెళ్లి చేసుకుంది. తన ఆస్తి, నా ఆస్తి అని చూడలేదు.. ఉన్న ఆస్తిలో ఇద్దరం చెరో సగం తీసుకున్నాం. ఇక నేను దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడను. భార్యాభర్తలుగా మాత్రమే మేము విడిపోయాము. స్నేహితులుగా ఎప్పుడు కలిసే ఉన్నాం. హరిత భర్త చాలా మంచివాడు. నా కొడుకును కూడా ఎంతో బాగా చూసుకుంటాడు. నేను అమెరికా వెళ్ళినప్పుడల్లా వాళ్ళ ఇంట్లోనే ఉంటాను. వారు ఇండియా వస్తే మా ఇంట్లో ఉంటారు. బంధం విడిపోయినా స్నేహం మాత్రం ఎప్పుడు మా మధ్య ఉంది" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# బాలీవుడ్ యాక్షన్ మూవీ త్వరలో ఓటీటీ స్ట్రీమింగ్ కి !!

హైదరాబాద్,ఫిబ్రవరి13(అక్షరం న్యూస్)

హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ జంటగా నటించిన బాలీవుడ్ యాక్షన్ మూవీ ఫైటర్. ఈ మూవీకి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించాడు. గతేడాది దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ షారుక్ ఖాన్ హీరోగా తెరకెక్కించిన పఠాన్ మూవీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ అయింది.దీనితో ఫైటర్ మూవీకి విడుదలకు ముందు భారీ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి..భారీ అంచనాలతో ఈ ఏడాది రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ అయిన ఫైటర్ మూవీకి మిక్స్డ్ టాక్ వచ్చింది. 19 రోజుల్లో ఈ మూవీ రూ.340 కోట్లు వసూలు చేసింది. సినిమాకు మిక్స్‌డ్ టాక్ వచ్చినా.. బాక్సాఫీస్ దగ్గర మాత్రం అద్భుతాలు చేయలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ మూవీ ఓటీటీ రిలీజ్ కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' ఈ సినిమా ఓటీటీ హక్కులను సొంతం చేసుకుంది.అయితేఫైటర్ మూవీ జనవరి 25న థియేటర్లలోకి రాగా.. రెండు నెలలోపే అంటే మార్చి 21న నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.అయితే దీనిపై ఇప్పటి వరకూ అధికారిక సమాచారం ఏదీ రాలేదు. ఈ చిత్రంలో అనిల్ కపూర్ ఓ కీలకమైన పాత్ర పోషించారు.ఫైటర్ మూవీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాహసాల చుట్టూ తిరుగుతుంది. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా వచ్చిన మరో బాలీవుడ్ సినిమా కావడంతో ఆ దేశం నుంచి ఈ మూవీపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అయితే వీటికి మూవీ టీమ్ గట్టిగానే సమాధానం ఇచ్చింది.అయితే ఫైటర్ మూవీ ఈ మధ్య వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా ఎవరిపై చిత్రీకరించారో అదే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ మూవీ టీమ్ కి పెద్ద షాక్ ఇచ్చింది. ఫైటర్ చిత్రంలో హృతిక్ రోషన్, దీపికా పదుకోన్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ యూనిఫాం ధరించి లిప్ లాక్ సన్నివేశాల్లో నటించారు. దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఐఎఫ్ అధికారి వింగ్ కమాండర్ సౌమ్యదీప్ దాస్ నోటీసులు పంపించారు. ఐఎఫ్ యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, విధి నిర్వహణ, దేశ భద్రత మరియు నిస్వార్థ సేవ పట్ల అచంచలమైన నిబద్ధతకు బలమైన చిహ్నమని ఆ నోటీసులో వారు పేర్కొన్నారు.అలాంటి ఉన్నతమైన దుస్తులు ధరించి లిప్ కిస్ పెట్టుకోవడం, శృంగారంతో బంధాలను ప్రోత్సహించే సన్నివేశానికి ఉపయోగించడం అంటే వాయుసేన అధికారులను కించపరచడమే అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.




# ఓవర్సీస్‌లో వంద కోట్లు బిజినెస్ పై ప్రభాస్ కన్ను

హైదరాబాద్,ఫిబ్రవరి13(అక్షరం న్యూస్)

రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ లు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం.రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ లు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం. దాదాపు 450 కోట్ల బిజినెస్ చేసి చూపించి



అందరి చేతా వావ్ అనిపించారు జక్కన్న. తారక్, చెర్రీ హీరోలుగా నటించిన ట్రిపుల్ ఆర్ కు ప్రీ రిలీజ్ క్రేజ్ మామూలుగా లేదు. ఆ కరిష్మాని క్యాష్ చేసుకున్నారు మేకర్స్. ఇప్పుడు అంతకు మించిన క్రేజ్ మాకుంది అని అంటున్నారు కల్కి ప్రొడ్యూసర్స్. ప్యాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టామినాను కల్కి 2898 ఏడీ ప్రీ రిలీజ్ బిజినెస్‌లతో ప్రూవ్ చేస్తామంటున్నారు. ఒక్క ఓవర్సీస్‌లోనే దాదాపు 100 కోట్లకు పైగా బిజినెస్‌ని టార్గెట్ చేస్తోంది టీమ్.ఇటు మన దగ్గర కూడా మంచి నెంబర్లనే టార్గెట్ చేస్తున్నారు మేకర్స్. నైజామ్‌లో 75 కోట్ల దాకా బిజినెస్ జరుగుతుందన్నది టాక్. ఆల్రెడీ ఈ ఏరియాలో సలార్‌కు 70 కోట్లకు పైగా షేర్ రావడంతో కాన్ఫిడెంట్‌గా ఉన్నారు మేకర్స్. అసలే ఫ్యూచరిస్టిక్ ఎలిమెంట్స్ తో, నెవర్ బిఫోర్ అన్నట్టు తెరకెక్కుతున్న కావడంతో రెట్టింపు నమ్మ కంతో ఫిగర్‌ని కోట్ చేస్తున్నారు ప్రొడ్యూసర్లు. నైజామ్‌లోనే కాదు, మిగిలిన ఏరియాల్లోనూ రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది కల్కి మూవీ. మే 9న వైజయంతీ మూవీస్‌కి కలిసొచ్చిన డేట్‌లో విడుదల కానుంది కల్కి. అమితాబ్ బచ్చన్, దీపిక పదుకోన్, కమల్‌హాసన్, దిశా పాట్ని అంటూ సూపర్‌డూపర్ కాస్టింగ్‌తో, మంచి టెక్నికల్ టీమ్‌తో సిద్ధమవుతోంది కల్కి. రేంజ్ అలా ఉంది కాబట్టి, ప్రీ రిలీజ్ బిజినెస్ మీద హైప్ భారీగా కనిపిస్తోంది.

# అలాంటి పాత్ర ఇవ్వకండి

హైదరాబాద్,ఫిబ్రవరి13(అక్షరం న్యూస్)



దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తి సురేష్. జాన్వీ, కీర్తి మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది. దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. ఒకవేళ తన మాట కాదని సందీప్ ఛాన్స్ ఇస్తే, ఆయన ల్లోని ఆల్ఫా మేల్ కేరక్టర్లు ఫెమినిస్టులుగా మారిపోవాల్సి వస్తుందని, అలాంటప్పుడు లు ఫ్లాప్ అవుతాయని అన్నారు. సందీప్ డైరక్ట్ చేసిన యానిమల్ మీద కంగన విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఆ మాటలకు స్పోర్టివ్‌గా రియాక్ట్ అయిన సందీప్ రెడ్డి వంగా వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు కంగన.చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. ఏ భాషలో ఏ కథ నచ్చితే అక్కడ చేసుకుంటూ ముందుకెళుతుంటారు. తెలుగు, తమిళ్, హిందీను దాటేసి హాలీవుడ్ తలుపు తట్టేశారు తెలుగమ్మాయి శోభిత.కథ వినగానే డిఫరెంట్‌గా అనిపిస్తే చాలు, ఇంకా కూడా భాషలను, సరిహద్దులను గురించి ఆలోచించే పరిస్థితి లేదంటున్నారు శోభిత. లేటెస్ట్ ప్రాజెక్ట్ మంకీ మ్యాన్ తన మీద తనకున్న నమ్మకాన్ని మరింతగా పెంచిందని చెప్పారు. యాక్టింగ్‌కి స్కోప్ ఉన్న కేరక్టర్ చేసినప్పుడు ఆ ఆనందమే వేరుగా ఉంటుందని అంటున్నారు శోభిత. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తి సురేష్. ఆమె హీరోయిన్‌గా అట్లీ ప్రొడక్షన్‌లో నటిస్తున్న బేబీ జాన్. ఈ టీజర్ గురించి కీర్తి పెట్టిన స్టేటస్‌కి జాన్వీ స్పందించారు.అందులోనూ హీరో వరుణ్‌ధావన్ సెంట్రిక్‌గా ఇంట్రస్టింగ్ కాన్వర్జేషన్ నడిచింది. ఎక్స్ క్యూజ్‌మీ బేబీ జాన్, వాట్ హావ్ యు డన్ టు బేబీ వరుణ్ ధావన్ అంటూ జాన్వీ ప్రశ్నించారు. ఇందుకు... 'దేర్ ఈజ్ నో బేబీ వరుణ్‌ధావన్" అంటూ సరదాగా స్పందించారు కీర్తి. జాన్వీ, కీర్తి మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది.

# మార్చ్ 29న ఆడియన్స్ ముందుకి టిల్లు స్క్వేర్

హైదరాబాద్,ఫిబ్రవరి13(అక్షరం న్యూస్)

డీజే టిల్లు సినిమాతో యూత్ ని విపరీతంగా ఎంటర్టైన్ చేసాడు సిద్ధూ జొన్నలగడ్డ. ఈ సినిమా ఒక డ్రగ్ లా ఆడియన్స్ ని ఎక్కేసింది. రాధిక అనే పేరుని అబ్బాయిలు తెగ వాడేశారు. డీజే టిల్లు సినిమా డైలాగులు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటాయి. ఆ రేంజ్ హిట్ అయిన ఈ సినిమాకి సీక్వెల్ ని రెడీ చేసే పనిలో ఉన్నాడు సిద్ధూ జొన్నలగడ్డ. మార్చ్ 29న టిల్లు స్క్వేర్ ఆడియన్స్ ముందుకి రానుంది. నేహా స్థానంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సీక్వెల్ పై అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. సిద్ధూ మాత్రం టిల్లు స్క్వేర్ పైన చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. మరి మార్చ్ 29న టిల్లు స్క్వేర్ ఎలాంటి రిజల్ట్ ని సొంతం చేసుకుంటుంది అనేది చూడాలి. అయితే టిల్లు వచ్చిన వారం రోజులకి ఫ్యామిలీ స్టార్ సినిమాతో విజయ్ దేవరకొండ ఆడియన్స్ ముందుకి వస్తున్నాడు. ది ఫ్యామిలీ స్టార్ సినిమా కారణంగా టిల్లు స్క్వేర్ లాంగ్ రన్ కి సమస్యలు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే సిద్ధూ జొన్నలగడ్డ మరో రెండు సినిమాలకి ప్యారలెల్ గా వర్కౌట్ చేస్తున్నాడు. ఇందులో తెలుసు కదా ఒకటైతే%ా% మరొకటి జాక్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో "జాక్%ా% కొంచెం క్రాక్" సినిమా తెరకెక్కుతుంది. ఇటీవలే టైటిల్ అనౌన్స్మెంట్ జరుపుకోని రెగ్యులర్ షూటింగ్ కూడా జరుపుకుంటున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ కొంచెం గ్యాప్ తర్వాత మళ్లీ స్టార్ట్ అయ్యింది. ఈరోజు నుంచి హైదరాబాద్ లో జాక్ కొత్త షెడ్యూల్ స్టార్ట్ అవనుంది. దాదాపు 35 రోజుల పాటు జరగనున్న ఈ షెడ్యూల్ తో జాక్ సినిమా 65% కంప్లీట్ అవుతుందని సమాచారం. ఈ షెడ్యూల్ లో టాకీతో పాటు యాక్షన్ పార్ట్ ని కూడా తెరకెక్కించనున్నారు.

# మరింత అందంగా మెరిసిపోతున్న శ్రీముఖి



హైదరాబాద్,ఫిబ్రవరి13(అక్షరం న్యూస్)

బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది. చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది.చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం చురుకుగా ఉండే శ్రీముఖి.. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.పర్పుల్ కలర్ డ్రెస్ లో ఎంతో అందంగా మెరిసిపోతుంది రాములమ్మ. స్టార్ మాలో వస్తున్న సూపర్ సింగర్స్ షో కోసం ఇలా ముస్తాబయ్యింది శ్రీముఖి. ఎంతో అందంగా ఉంది కదా.

# బిజెపి అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు**

జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 13:

మతోన్మాద బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని అన్నారు మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రజలకు అవసరమైనటువంటి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ఇబ్బందుల గురిచేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రవాణా రంగంలో రైల్వే, రోడ్లు, విమానాలు మరియు సహజవాయువులు బొగ్గు, మైనింగ్, ఓడరేవులను, అలాగే ఎల్ఐసి ,టెలికాం ఇంకా అనేక ప్రభుత్వ రంగాలను మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో దేశంలోని పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేయగా. రైతంగమంతా ఏకమై దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా సంవత్సరం కాలం పాటు రైతులు చారిత్రాత్మక పోరాటం చేసి మోడీ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కి కొట్టారని. కార్మిక రంగాన్ని దెబ్బతీసి కార్మికుల హక్కులను కాలరాస్తూ స్వతంత్రానికి ముందు కార్మికులు కొట్లాడు సాధించుకున్నటువంటి కార్మిక హక్కులను 47 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను తిరిగి చీకటి రోజుల్లోకి నెట్టి కార్మికులతో వెట్టిచాకిరి చేయించే విధంగా ఉన్నటువంటి 4 లేబర్ కోడ్లను రద్దు



చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు పని దొరకాలనే ఉద్దేశంతో వామపక్షలు గవర్నమెంట్ లో పోరాట చేసి సాధించుకున్నటువంటి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్లో నిధులు నిధులను తగ్గిస్తూ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 100రోజుల నుండి 200 రోజులకు పెంచాలని వారన్నారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరించినటువంటి విధానాల వల్ల దేశం150 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయి దివాలా తీసిందని బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను ఆలంబిస్తూ వాటి నుండి ప్రజల దృష్టి మరల్చడం కోసం ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టించి మత విద్వేషాలు రెచ్చగొట్టి మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని తద్వారా తిరిగి మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 26 నుండి ఫిబ్రవరి 16వ తారీకు వరకు వివిధరూపాల్లో కేంద్రంలో 10 సంవత్సరాల అధికారంలో ఉన్న బిజెపి దేశ ప్రజానిక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఎండగడతామని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి తద్వారా దేశ రాజ్యాంగాన్ని , లౌకిక వాదాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు భూక్య హరికిషన్, ముల్కపల్లి క్రిష్ణ,బండమిది నాగరాజు, యాకుబు,గాదె రాజు, సి కెందర్,సుదాకర్, సు రెష్,వేను రాజు,రవి తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ మండలంలో పిల్లలకు విటమిన్ ఏ ద్రావణమును పంపిణీ..




ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్)

మంగళవారం ఫిబ్రవరి 13 నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు తల్లాడ మండలంలోని 9 నెలల నిండిన వారి నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ విటమిన్ ఏ ద్రావణమును తల్లాడ మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలలో పోయటం జరుగుతుంది కావున తల్లిదండ్రులందరూ గమనించి ఐదు సంవత్సరాల్లో పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల వద్దకు తీసుకొని వెళ్లి ఈ యొక్క విటమిన్ ద్రావణమును తప్పించుకోవాలని కోరారు. ఈ విటమిన్ ఏ ద్రావణం తీసుకోవడం వల్ల పిల్లలలో రేచీకటి రాకుండా కాపాడుకోవచ్చు అదేవిధంగా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ యొక్క విటమిన్ ఏ మన తీసుకొని ఆహార పదార్థాలు అయినా బొప్పాయి క్యారెట్ మామిడి ఆకుపచ్చని ఆకుకూరలు మొదలగు వాటిల్లో కూడా విరివిగా లభిస్తుంది మన యొక్క కంటి ఆరోగ్యం బాగా ఉండాలంటే పైన పేర్కొనబడిన బొప్పాయి క్యారెట్ మామిడి తాజా ఆకుకూరలు

పెరుగుగా తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. తల్లాడ మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ యొక్క విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్

భాస్కర్ ,పెద్ద పుల్లయ్య ,మేరమ్మ, భద్రమ్మ , మోహన, సురేష్, ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది పల్లె దవాఖాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి నవసాయిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణానికి చెందిన గుడిపల్లి గోపికృష్ణ కావ్య దంపతుల కుమార్తె నవ సాయి కి మంగళవారం కోట మైసమ్మ తల్లి గుడి వద్ద అన్నప్రసన్న వేడుక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు, లచ్చిరెడ్డి,రాష్ట్ర చెడుగుడు క్రీడాకారుడు పోలేపల్లి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ : టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవడం జరుగుతుందని నార్సింగి మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్ టీ. ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కొడంగల్ మున్సిపాలిటీ కమీషనర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

## చలో నల్లగొండ నాడు రాష్ట్రం కోసం హక్కుల రాష్ట్ర హక్కుల కోసం..



హన్మకొండ జిల్లా /నక్కల గుట్ట /అక్షరం న్యూస్ :మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి నల్గొండ సభకు బయల్దేరిన పరకాల నియోజకవర్గ బి.ఆర్.ఎస్. నాయ కులు.కృష్ణా నదిపై శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ, ప్రాజెక్టులను కర్మబ్కి అప్పగించడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి, తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు బీఆర్ఎస్ అదినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ.కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు నల్లగొండ జిల్లా కేంద్రం నందు తలపెట్టిన భారీ బహిరంగ సభకు మద్దతుగా పరకాల నియోజకవర్గంలోని పరకాల,పరకాల మున్సిపాలిటీ, నడికుడ,ఆత్మకూరు, దామెర, గీసుగొండ,సంగెం మండలాలు, గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీలోని 15,16,17 డివిజన్ల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారితో కలిసి పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## ప్రాణం తీసిన అతివేగం

**అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్: ద్విచక్ర వాహనం అతివేగం వల్ల అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన ఘట నలో ఒకరు మృతి చెందగా మరో వ్యక్తికి స్వల్ప గాయాలైన ఘటన ఎల్లారెడ్డి మండ ల కేంద్రంలోని మీసన్పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది ఎల్లారెడ్డి పట్టణ ఎస్సై బి మహేష్ తెలిపిన వివాహ ప్రకారం సదాశివ నగర్ మండలం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన జడల నరేష్ (32) బెస్త కులానికి చెందినవాడు వృత్తిరీత్యా చేపలను అమ్ము కుంటూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు రెండు రోజుల క్రితం తన భార్య పిల్లలతో కలిసి శివాపూర్ గ్రామంలోని తన అత్తగా రింటికి వచ్చాడు సోమవారం రాత్రి 10 గం టల సమయంలో నరేష్ కు టాబ్లెట్లు అవస రం ఉండగా తన బావమరిదైన అరవింద్ తో కలిసి తన ద్విచక్ర వాహనంపై శివాపూ ర్ నుండిఎల్లారెడ్డికి వెళ్తుండగా మార్గమ ధ్యంలో ద్విచక్ర వాహనం అతివేగం వల్ల అ దుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది దాంతో న రేష్ తీవ్రంగా గాయపడ్డాడు స్వల్పంగా గా యపడ్డ అరవింద్ తన ఫోన్ ద్వారా కుటుం బ సభ్యులకు సమాచారం అందించాడు కు టుంబ సభ్యులు హుటాహుటిన ఘటన స్థ లానికి చేరుకొని ఇరువురిని ప్రైవేటు ఆసు పత్రికి తరలించగా నరేష్ మార్గమధ్యంలో నే మృతి చెందాడు మృతుడి భార్య స్వరూ ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధ నకు కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ: సింధు శర్మ**


కామారెడ్డి జిల్లా/కామారెడ్డి: ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్: సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చ డానికి ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలని ఎస్పీ సింధు శర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎ స్పీ కార్యాలయంలో మంగళవారం జై గౌడ ఉద్యమ క్యాలెండర్ ను ఆవిష్కరించి మా ట్లాడారు.గోల్కొండ కోటను ఏలిన మహావీ రుడని ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా వ ర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్ అంక న్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, తాటిపాముల బాబాగౌడ్, కాసాల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డూప్లికేటుగాళ్లు

**• ప్రభుత్వ భూమికి నకిలీ పట్టా సృష్టి • పంచాయతీ సెక్రెటరీ సంతకం ఫోర్జరీ**

కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్)

మానకొండూర్ మండలం దేవంపల్లికి చెందిన బోయిని శంకరయ్య(62) గుండ అంజనేయులు(62)అనే ఇద్దరు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని కాజేయాలనే దురుద్దేశంతో నకిలీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సృష్టించి, నకిలీ స్టాంపులను తయారు చేసి తన సంతకాన్ని సైతం ఫోర్జరీ చేశారని, వాటిని ఉపయోగించి గ్రామంలోని ప్రభుత్వ భూమిని కాజేసారని , దేవంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సోమ శాశ్వత(35) గత నెల 25వ తేదన ఇచ్చిన ఫిర్యాదు మేరకు మానకొండూర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా విచారణలో దేవంపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య తన ఇంటి పక్కనే ఉన్న 10 గుంటల ప్రభుత్వ భూమిని కాజేయాలని దురుద్దేశంతో నకిలీ నో అబ్జెక్షన్ ధృవపత్రాన్ని సృష్టించాడని,దానికోసం నకిలీ గ్రామపంచాయతీ స్టాంపులు, పంచాయతీ సెక్రటరీ యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేశాడని ఆ నో అబ్జెక్షన్ పత్రాన్ని ఉపయోగించి తిమ్మాపూర్ రిజిస్టర్ కార్యాలయంలో బోయిని శంకరయ్య పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని, అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడైన గుండా ఆంజనేయులు నకిలీ స్టాంపులు మరియు ధ్రువపత్రము స్రుష్టించుటలో సహకరించినందుకు ఆంజనేయులుకు 20 వేల రూపాయలు ఒప్పందం కుదుర్చుకున్నాడని విచారణలో తేలగా, నిందితులిద్దరిపైన పలు ఐపీసీ సెక్షన్ల 420,468, 471మరియు 472 కింద కేసు నమోదు చేసి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఎక్సైజ్ న్యాయస్థానంలో హాజరుపరచగా, కేసులు పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితులకు రిమాండ్ విధించి జైలుకు తరలించారని, నిందితుల వద్ద నుండి నకిలీ ధృవపత్రము, గ్రామ పంచాయతీ సెక్రటరీ పేరిట గల నకిలీ స్టాంపులు స్వాధీనపరచుకున్నట్లు మానకొండూరు సి.ఐ మాదాసు రాజ్ కుమార్ తెలిపారు.



## మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 13, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన గడ్డం అనిల్ గౌడ్ తన తల్లి 19వ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనాథలకు అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ తన చిన్న తనంలో అమ్మను కోల్పోవడం జరిగిందని, అమ్మపై ఉన్న మమ కారంతో వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్, తుమ్మ లక్ష్మీనారాయణ, పిట్టల రమేష్, మేకల రాజ కొమురయ్య , కృతిక తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు..

- పరీక్షల ఆందోళన పై విద్యార్థులకు అవగాహన



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 13 (అక్షర న్యూస్):** పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని వంగర పీవీ రంగారావు బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్, టెన్త్ విద్యార్థినులకు పరీక్షల ఆందోళన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు డాక్టర్ ప్రహసిత్ విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. పరీక్షల సమయంలో ఆందోళన అవసరం లేదని,తోటి స్నేహితులంతా మార్కులు, ర్యాంకుల కోసం తీవ్రంగా పడుతున్న శ్రమ, ప్రొద్దున్న, రాత్రి చదువుతున్న తీరును చూస్తూ మీ కంటే ఎక్కువ మార్కులు సాధించాలని, మార్కులు సాధించకపోతే జీవితం అంతా ఏమవుతుందోనన్న ఆలోచనలూ, ఫెయిల్యూర్ భయం రాకుండా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలన్నారు. సిలబస్ ను ఎప్పటికప్పుడు చదువుతూ అవగాహన చేసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుందన్నారు. ప్రణాళిక బద్ధంగా రివిజన్ చేసుకోవాలన్నారు. రోజూ కనీసం అరగంట సేపు శారీరక వ్యాయామం చేస్తే శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి మేలు అని మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. ప్రణాళికాబద్ధంగా, పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వంగర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుబీనా, డాక్టర్ రెహమాన్, ప్రిన్సిపల్ సురేఖ, కే ఎల్ ఎన్ స్వామి, ఏఎన్ఎం స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్ బండ్ పనులను పరిశీలించిన డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.13/అక్షరం న్యూస్:** పాత పాల్వంచలో చింతలచెర్వు కట్టపై నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 10 కోట్ల రూపాయల వ్యయంతో పాత పాల్వంచ చింతలచెర్వు మినీ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణ పనులను మంగళవారం కొత్వాల పరిశీలించారు. నిర్మాణ వివరాలను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ట్యాంక్ బ్యాండ్ నిర్మాణం కోసం రైతులు యాసంగి పంటను నిలిపివేశారని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే రెండో పంట కూడా వేయలేక రైతులు అప్పులపాలు అవుతారని కొత్వాల అన్నారు. మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని , పాత పాల్వంచలో ఇంటింటికి మంచినీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కొత్వాల మున్సిపల్ అధికారులను కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, రానున్న వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఏ.ఈ రాజేష్, ఇరిగేషన్ ఏ.ఈ. ఈ బానోత్ మంగు నాయక్, కాంట్రాక్టర్ చిట్యాల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులపై ఉక్కు పాదం మోపిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- 16న జరుగు బంద్ ను జయప్రదం చేయండి, గోడపత్రిక ఆవిష్కరించిన : నరాటీ




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.13/ అక్షరం న్యూస్ : సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కు పాదం మోపిన మోడీ ప్రభుత్వంను గద్దె దింపాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటీ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్ నందు ఏర్పాటుచేసిన అకిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటీ ప్రసాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాల్గొన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందని అన్నారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందని , లౌకిక వాదం గల భారతదేశంలో కుల ,మత మధ్య విధ్వంశాలు సృష్టిస్తుందని అన్నారు. ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా చరమగీతం పాడాలని ఆయన కోరారు. దేశ జనాభాలో 40 శాతం ఉన్న సంఘటిత,అసంఘటిత కార్మికుల పట్ల నిరంకుశ ధోరణి వహిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా అందవలసిన ఫలాలను సైతం సరైన సమయంలో అందజేయక ఇబ్బందులకు గురి చేస్తుందని చెప్పారు. 16న తలపెట్టిన బందును జయప్రదం చేసి కార్మిక వర్గాల శక్తి సామర్థ్యాలను కేంద్ర ప్రభుత్వానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దేశ రాజధాని లో రోడ్ల దిగ్బంధన లాంటి చర్యలతో కార్మికుల ఉద్యమాలను అణగదొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కార్మిక వర్గానికి ద్రోహం చేసే ఈ ప్రభుత్వాన్ని తిప్పి కొట్టాలని చెప్పారు. ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని కోరారు. దళిత గిరిజన మైనారిటీ మహిళలపై దాడులను అరికట్టి, ప్రజలందరికీ గృహవసతి కల్పిస్తూ ప్రభుత్వ స్థలాల్లో ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి పట్టాలివ్వాలని కోరారు. శాస్త్రీయంగా నిర్ణయించిన కనీసం మద్దతు ధరకంటే తక్కువకు అమ్మడం వల్ల ప్రతి సంవత్సరం రైతులకు నాలుగు లక్షల కోట్లు నష్టం వస్తుందని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటిసి జిల్లా కార్యదర్శి గిద్దాడ నగేష్, కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, వీరన్న సతీష్, భూక్యా శ్రీనివాస్ ,రత్నకుమారి, మల్లికార్జునరావు, వీరాస్వామి, విశ్వనాథం, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా అత్యుత్తమ సేవలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి -13 అక్షరం న్యూస్:** జిల్లాలోని గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా గ్రామీణ శాఖలకు అధిపతులుగా సంబంధిత అధికారులు అత్యుత్తమ సేవలనందించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు.

రాష్ట్రంలో నిర్వహించిన గ్రామీణ పంచాయతీ అధికారుల బదిలీ నేపథ్యంలో బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జడ్పీ సీఈఓలకు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో

జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ సేవలలో మనం 25 నుంచి 30 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తామని, చివరకు మనల్ని గుర్తు పెట్టుకునేది ప్రజలతో మనం వ్యవహరించిన తీరు, ఆపదలో వచ్చినప్పుడు వారికి కల్పించిన ధైర్యం, మనం పని చేసేటప్పుడు మన సహ అధికారులతో, సిబ్బందితో ప్రవర్తించిన తీరును చివరి వరకు జ్ఞాపకం పెట్టుకుంటారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి బాటలో నడుపుతూ జాతీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించడంలో సంబంధిత శాఖలకు నాయకత్వం వహిస్తూ జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీధర్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్ ల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడంలో అధికారులు కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రజలలో సైతం మంచి పేరు సాధించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, పెద్దపల్లి జిల్లాలో గ్రామాలను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కృషి చేసారని కలెక్టర్ అన్నారు.

ప్రశాంత వాతావరణంలో పని రాబట్టు కోవడంలో ఒత్తిడిని తట్టుకుంటూ జెడ్పి సిఈఓ శ్రీనివాస్ మంచి పనితీరు కనబరిచారని, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ఎన్నికలను జెడ్పి సిఈఓ పారదర్శకంగా నిర్వహించారని అన్నారు. ఎన్నికల సమయంలో ఉన్నతాధికారులపై ఒత్తిడి రాకుండా పనిచేసినందుకు అధికారులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. డి.ఆర్.డి. ఓ. శ్రీధర్ కు ఒక పని ఒకసారి చెపితే వెంటనే దానిని పూర్తిచేసే నైజం ఉందని, గత ఆరు నెలలుగా ఆయనతో కలిసి పనిచేయడం సంతృప్తి అందించిందని కలెక్టర్ తెలిపారు. డి.పి.ఓ. చంద్రమౌళి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలను నిర్వహిస్తూ పకడ్బందీగా ఫైలింగ్ చేస్తూ ప్రతి అంశాన్ని స్పష్టంగా తెలియజేస్తూ కలెక్టర్ పనితీరును సులభతరం చేశారని, పంచాయతీ లలో వినూత్న కార్యక్రమాలు అమలు చేసేందుకు అనేక సలహాలు, సూచనలు అందించారని, పెద్దపల్లి జిల్లాలోని అధికారులు ప్రజలకు మంచి చేసే దిశగా ముందుకు సాగుతున్నారని అన్నారు. భవిష్యత్తులో సైతం వారు పని చేసే జిల్లాలో సైతం తమ ప్రతిభను చుపించి అక్కడి సవాళ్లను అధిగమిస్తు మంచి ఫలితాలు సాధించాలని, వీరు ప్రారంభించిన మంచి కార్యక్రమాలు కొనసాగిస్తూ, గ్రామాలను మరింత అభివృద్ధి చేసే బాధ్యతను నూతన అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిఅదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ విధి నిర్వహణలో బదిలీలు సహజమని, పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ ఆదేశాలతో అధికారులు చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల అన్ని కార్యక్రమాలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉందని అన్నారు. భవిష్యత్తులో సైతం ముగ్గురు అధికారులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని, వారి కుటుంబ బాధ్యతలు తీర్చుకుంటూ ఒత్తిడి లేకుండా జీవితం సాఫీగా జరిగిపోవాలని, ఉద్యోగ విధులలో సైతం అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి సేవలందించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూలి గ్రామ పంచాయతీ వ్యవస్థ సమర్థవంతంగా జరగాలంటే గ్రామీణ అభివృద్ధి అధికారి, జడ్పీ సీఈఓ, పంచాయతీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని, గత ఆరు నెలలుగా వీరి పనితీరు గమనించగా నిబంధనల మేరకు కట్టుదిట్టంగా విధులు నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సైతం వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిబంధన ప్రకారం నిర్వహించారని, ఇదే విధంగా భవిష్యత్తులో సైతం బదిలీపై వెళ్తున్న జిల్లాల్లో సైతం మంచి పనితీరును కనబరిచి వారి బాధ్యతలు నెరవేర్చాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. బదిలీపై వెళ్తున్న లిజిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ,లి పెద్దపల్లిలో పనిచేయడం చాలా సంతృప్తి అందించిందని, జిల్లా ఉన్నతాధికారులంతా జిల్లా అధికారులతో స్నేహపూర్వకంగా ఆహ్లాద వాతావరణంలో పని చేయడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం సమన్వయంతో పనిచేయడం జరిగిందని అన్నారు. మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తూ అధికారులను ప్రోత్సహిస్తూ మంచి ఫలితాలు రాబట్టుకుంటున్నారని, కలెక్టర్ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషాన్ని అందించిందని, జాతీయ అవార్డులు తీసుకునే సమయంలో ఢిల్లీ విజ్ఞాన్ భవన్లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం చాలా సంతృప్తి నిచ్చిందని అన్నారు. బదిలీ పై వెళ్తున్న లిజడ్పీ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ,లి గత 3 సంవత్సరాల కాలంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేయడం సంతృప్తినిచ్చిందని , పెద్దపల్లి జిల్లాలో ప్రజా ప్రతినిధులు సైతం అధికారులకు సంపూర్ణంగా సహకరిస్తూ అభివృద్ధి బాటలో పయనించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. మంథని వరదల సమయంలో విధులు నిర్వహించి లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. బదిలీపై వెళ్తున్న లిజిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాని వదిలి వెళ్లడం కొంత బాధగా ఉందని, జిల్లాలో ఉన్నతాధికారులు, అధికారులతో మంచి స్నేహపూర్వక వాతావరణంలో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణం సృష్టించారని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రణాళిక ప్రకారం ఎన్నికలు పారదర్శకంగా ఒత్తిడి లేకుండా నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు బదిలీపై వెళు న్న అధికారులతో తమకు ఉన్న అనుభవాలను తెలియజేస్తూ జిల్లా అధికారులు వారి అభిప్రాయాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సునీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన

- ఉద్యోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉద్యోగుల హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు

**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్:** జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆంగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ స్క్రినింగ్ క్యాంపు ఏర్పాటు చేశారు. మంగళవారం నాడు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెల్త్ స్క్రినింగ్ క్యాంపు ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరిగింది. హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, ఉద్యోగులను కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. హెల్త్ స్క్రినింగ్ క్యాంపుకు వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. హెల్త్ స్క్రినింగ్ క్యాంపులో ఉద్యోగులకు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్త కణాల సంఖ్య, తెల్ల రక్త కణాల వివరాలను, ఆర్.బి.ఎస్ (రాండమ్ బ్లడ్ షుగర్) ద్వారా మధు మేహం స్థాయి, ఎల్.ఎఫ్.టి ద్వారా కాలేయ పనితీరు, ఆర్.ఎఫ్.టి పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, %ు%3 మొదలగు పరీక్షలను ఉద్యోగులకు నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాల ప్రకారం ఉద్యోగులు పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, తాము ఆరోగ్యవంతంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం మరో సారి జిల్లా ఆసుపత్రిలో పని చేసే ఫిజిషియన్ తో



ఏర్పాటు చేసిన ప్రత్యేక మెడికల్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంపును అడిషనల్ కలెక్టర్ జే. అరుణశ్రీ తో పాటు, ఉద్యోగులందరూ వినియోగించుకున్నారని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ హెల్త్ చెకప్ స్క్రీనింగ్ క్యాంప్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి ఫిజిషియన్, వైద్య, ఆరోగ్య శాఖ డాక్టర్ లు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్ యజమానులు చికెన్ వ్యర్థాలను విక్రయించరాదు

- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్
- ఇష్టానుసారంగా వ్యర్థాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తాం తాసిల్దార్ రాజుకుమార్



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్:** మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి చికెన్ సెంటర్ యజమానులతో మున్సిపల్ కమిషనర్ మరియు తాసిల్దార్ పెద్దపల్లి ఎస్ఐలు మంగళవారం రోజున సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చికెన్ సెంటర్ యజమానులు నాణ్యమైన చికెన్ ప్రజలకు అందించాలని చికెన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించాలని అలాగే అనవసరమైన వ్యర్థాలను ఇటుక బట్టి కార్మికులకు గాని ఇతరులకు గాని విక్రయించరాదని అలా విక్రయించినట్లయితే జరిమానాలు విధించబడతాయని అనవసర వ్యర్థాలను మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందించాలని మున్సిపల్ సిబ్బంది ద్వారా చికెన్ సెంటర్లను తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు అనంతరం తాసిల్దార్ రాజుకుమార్ మాట్లాడుతూ చికెన్ వ్యర్థాలను విక్రయించినట్లయితే చికెన్ సెంటర్ యజమానులపై పీడియాక్టీలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు ఎస్ఐ మల్లేష్ గారు మాట్లాడుతూ చికెన్ సెంటర్ యజమానులు ఇష్టానుసారంగా వ్యర్థాలను విక్రయించినట్లయితే క్రిమినల్ కేసులు చేయబడతామని పెద్దపల్లి చికెన్ సెంటర్ యజమానులకు వివరించారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి తాసిల్దార్ రాజుకుమార్ గారు ఎస్సై మల్లేష్ ఏఎస్ఐ జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి పులిపాక రాజు బొంగోని అనిల్ పాల్గొన్నారు..

# గృహజ్యోతి వివరాల సేకరణ వేగవంతం చేయాలి

- టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్సీ బొంకూరి సుదర్శనం

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్:** గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన హామీలలో ఒకటి అందులో భాగంగా దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని టిఎస్ఎన్పిడిసిఎల్.ఎస్సీ బొంకూరి సుదర్శనం తెలిపారు మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డులో కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ కొలిపాక సంధ్య చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన గృహ జ్యోతి 200 యూనిట్ల వివరాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుదారిని సంఖ్య మరియు రేషన్ కార్డు ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ మీటర్ నెంబర్ వివరాలను సేకరణ స్వీకరించడం జరిగిందని తెలిపారు పెద్దపల్లి జిల్లాలో రెండు లక్షల ఆరువేల కనెక్షన్లలో వాటిలో లక్ష 16 వేల విద్యుత్ కనెక్షన్లకు వివరాలు సేకరించామని మిగతా కనెక్షన్ల వివరాలు కూడా మూడు నుండి నాలుగు రోజులలో సేకరిస్తామని తెలిపారు గృహజ్యోతి పథకానికి ఎవరైనా దరఖాస్తు చేసుకోని యెడల దగ్గరలో ఉన్న ఏఈ ఆఫీస్ గాని ఈఆర్వో ఆఫీస్ సంప్రదించాలని దరఖాస్తులు అందించాలని కోరారు అలాగే కిరాయి దారులకు కూడా వర్తిస్తుందని వారి వివరాలు రేషన్ కార్డు ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ మరియు ఇంటి యజమాని మీటర్ నెంబర్ ఇవ్వాలని తెలిపారు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు గత రాత్రి నుండి మైకుల ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ సంధ్య చిరంజీవి




అభినందనలు తెలియజేశారు అనంతరం కొలిపాక చిరంజీవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తామని మాట ఇచ్చిన ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అందులో భాగంగా గృహజ్యోతి పథకానికి శ్రీకారం చుట్టారని వచ్చే నెల నుండి ఉచితంగా 200 యూనిట్ల కరెంటుకు దరఖాస్తుల సేకరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని వారికి మరియు కరెంటు డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ బొంకూరి సుదర్శనం జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య కొలిపాక చిరంజీవి డిఈటి రవి ఏఇ రమేష్ సబ్ ఇంజనీర్ మౌనిక లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లైన్ మెన్ లు శంకర్ శ్రీనివాస్ జేఎల్ఎం లు రాజేందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాన్షిరాంకు భారతరత్న ప్రకటించాలి

- తెలంగాణ అంబేద్కర్ సంఘం డిమాండ్..



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్):** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మాన్య శ్రీ కాన్షిరాం కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న రాజ్యం కోసం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు రాజ్యాధికారం రావాలని తపించిన వ్యక్తి కాన్షిరామ్ అని కొనియాడారు. ఉత్తరప్రదేశ్ లోని దళిత సామాజిక వర్గానికి చెందిన కాన్షిరాం, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్రతో బయలుదేరి దేశ ప్రజలను మమేకం చేసి రాజ్యాంగ ఫలాలను గూర్చి ప్రజలకు వివరించారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ భారతరత్న పురస్కారాన్ని కాన్షిరాం కు ప్రకటించాలని దళిత సంఘాల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కండె సుధాకర్, కొడముంజ బాలరాజు, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు పొన్నాల వినోద్ కుమార్, వేముల జగదీష్, కొంకటి కిషోర్ తదితరులు ఉన్నారు.

## నూతన పురపాలక సంఘంకు పీఆర్టీయూ టీయస్ పాలకవీడు అభినందనలు...



**సూర్యాపేట/నేరేడుచర్ల/ఫిబ్రవరి 13(అక్షరం న్యూస్):** నేరేడుచర్ల పురపాలక సంఘం చైర్మన్‌గా ఎన్నికైన బచ్చలకూరి ప్రకాష్ ను,వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అలక సరితలను పీఆర్టీయూ టీయస్ పాలకవీడు మండల శాఖ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పాలకవీడు మండల పీఆర్టీయూ టీయస్ శ్రేణులు అభినందనలు తెలియజేసి భారీగా సన్మానించారు. ఈసన్మాన కార్యక్రమంలో పీఆర్టీయూ టీయస్ పాలకవీడు మండల శాఖ ప్రధాన కార్యదర్శి గంధం ధర్మరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రగడ శేఖర్,కొండా బాలకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు షేక్ యూసుఫ్,యడవెల్లి అనంతరెడ్డి, మండల కార్యదర్శి నాగరాజు,ప్రసాద్,మొక్క రమేష్, కిరణ్,స్వప్న,నారాయణ రెడ్డి, కనకతార,విజయకుమారి,సైదమ్మ,కృపానిధి,అంజయ్య,జాని తదితరులు పాల్గొన్నారు.

## 16న సమ్మెలో పాల్గొనాలని ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల సంఘాల జేఏసీ పిలుపు

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కనీస వేతనం 26 వేలు, లేబర్ కోడ్స్ రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొనాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. ఈరోజు ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద ఫిబ్రవరి 16 సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సమ్మె కరపత్రాలు కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు



అనుగుణంగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన కనీస వేతనాలను సవరించకుండా, గత 10 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక లోకానికి తీరని ద్రోహం చేసిందని, అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం కూడా కాల పరిమిత ముగిసినప్పటికీ, జీవోలను సవరించకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కుటుంబాలను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, దీనికి నిరసనగా ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి,ఐఎఫ్టియు చిలుక శంకర్, నాగభూషణం, బీఆర్టీయు ఈ భూమయ్య, చింతల సత్యం, టివిఎస్టియుసి ఏ శ్రీనివాస్, గోదావరి యూనియన్ ఆర్ రాజ మల్లయ్య, ఏఐటియుసి ఆర్ లక్ష్మణ్, ఐఎన్టియుసి టి సత్యనారాయణ,హెచ్ఎంఎస్ డి సత్యం పాల్గొన్నారు.

## గ్రామీణ బందును జయప్రదం చేయండి

- యాజమాన్య లకు సమ్మె నోటీసులు
- 15న బైక్ ర్యాలీలు

**వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్:** ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ ఇబ్బందులు జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశం ఏఐటిసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా సవరణలు చేసి 4 కోడులుగా మార్చారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె జయప్రదానికి రేపు అన్ని యజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వాలని 15వ తారీఖున బైక్ ర్యాలీ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో లిహమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి ఆర్ టి యు అనుబంధం కొల్లూరు లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, కందికొండ రాజు, భవనిర్మాణ సంఘం అధ్యక్షుడు రుద్రారాపు పైడయ్య, ఏఐఎఫ్టియూ జిల్లా కార్యదర్శి ఎల్లన్న ఏఐటీయూసీ అమలి నాయకులు నాగులు తదితరులు పాల్గొన్నారు.



# రాజలక్ష్మి కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నిక..







- గౌరవ అధ్యక్షులుగా గాజుల రాజమల్లు ఏకగ్రీవ ఎన్నిక.
- అధ్యక్షులుగా ఊరగోండ రమేష్,ప్రధాన కార్యదర్శిగా దబ్బెట శంకర్ ఎన్నిక.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్:** గోదావరిఖని 5వ డివిజన్ రాజలక్ష్మి కాలనీలో సోమవారం సాయంత్రం 'రాజలక్ష్మి కాలనీ అభివృద్ధి కమిటీ'ని ఎన్నుకున్నారు. కాలనీలోని సభ్యుల సమక్షంలో కాలనీ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కొరకు నూతనంగా అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించుకున్నారు. రాజలక్ష్మి కాలనీ అభివృద్ధి కమిటీకి గౌరవ అధ్యక్షులు గా కాలనీ వ్యవస్థాపకులు గాజుల రాజమల్లు, అధ్యక్షులుగా ఊరగోండ రమేష్, ప్రధాన కార్యదర్శిగా దబ్బెట శంకర్,కోశాధికారులుగా గాదే సమ్మయ్య, వేముల రమేష్, ఉపాధ్యక్షులుగా చిప్ప రవి,సంగాని సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా కోంద్ర శంకర్, తోట శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా కల్లేపల్లి రాజ్ కుమార్,కూర రాజేందర్,వర్మని సురేష్,జనగామ రవి, ఎండి సుకూర్,పుట్ట చంద్రమౌళి,సలహాదారులుగా ఆర్ల రాజమల్లు,గౌడ రవి లను ఎన్నుకున్నారు.

# శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు







**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:** మండలంలోని స్తంభంపెల్లిలో సహజసిద్ధంగా నడి కొండపై వెలసిన స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 21నుంచి 26 వరకు జరుగనున్నట్లు ఆలయ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ పాకల్ల నరేష్,ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి,ఆలయ కమిటీ తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 21బుధవారం అంకురార్పణ తో మొదలై సాయంత్రం గోధూళి సుముహూర్తాన అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణం,22 మొక్కులు చెల్లించుట,23 న స్వామి వార్లకు పుష్పోత్సవం,24 న డోలోత్సవం, 25న రథోత్సవం-జాతర, 26న ఎడ్లబండి పోటీల వంటి కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# అయోధ్య యాత్రకి రామగుండం నుండి బయలుదేరిన స్పెషల్ ట్రైన్




- జెండా ఊపి ట్రైన్ ప్రారంభించిన బిజేపి నాయకులు

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అయోధ్య బాలరాముడిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు కేంద్రప్రభుత్వం బుధవారం ఆస్తా స్పెషల్ ట్రైన్ ని ఎర్పాటు చేశారు. రామగుండం రైల్వేస్టేషన్లో అయోధ్య కు శ్రీ బాల రాముని దర్శనం కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రైన్ లిఆస్తా నిలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ , రామగుండం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ శ్రీమతి కందుల సంధ్య రాణి జెండా ఊపి ట్రైన్ ని ప్రారంభించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలోని బక్తులు రామగుండం నుండి అయొధ్య దర్శనానికి సోమవారం రాత్రి బయలుదేరడం జరిగింది. అయొధ్య దర్శనానికి వెల్తున్న భక్తులకి రామగుండం రైల్వేస్టేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైల్వే అధికారుల సహాయంతో లిబిజేపి నాయకులు కందుల సంధ్యారాణిలి ప్రత్యేక ఎర్పాట్లని చెసారు. మహిళల కోలాటాలు, భక్తి పాటలతో రైల్వేస్టేషన్ ప్రాంతమంతా శ్రీరాముడి నామస్మరణంతో మారుమ్రోగింది. ఈ సంధర్బంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. శతాబ్దాల కాలం తరువాత హిందువుల కల సాకారమైన వేల ప్రధానీ లినరెంద్ర మోడిగారిలి నేత్రుత్వంలో లిబిజేపి పార్టీలి రామ భక్తులకి ఒక సదావకాశం కల్పించిందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని శ్రీరాముడి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియొగం చేసుకొని భక్తులు అయొధ్య రామమందిరం దర్శనానికి భయలు దేరడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున దాదాపు 1344 మంది భక్తులు పెద్దపల్లి పార్లమెంట్ పరిది నుండి రామమందిరం దర్శనానికి వెల్లడం సంతోషకరంగా భావిస్తున్నామన్నారు. అయోధ్య రామమందిరం ప్రారంబోత్సవం తరువాత మొట్టమొదటి సారిగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధి నుండి వెలుతున్నబక్తులందరికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయొధ్య రాముడి దర్శన అనంతరం సంతోషంగా తిరిగి రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు తోట కుమార స్వామి,కొండపర్తి సంజీవ్, సుల్వ లక్ష్మినర్శయ్య, మహావది రామన్న, మిట్టపల్లి సతీష్,పైతరి రాజు, నవీన్, రాకేష్ , బరుపటి నారాయణ, సుమంత్ , నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# స్పెషల్ డ్రైవ్‌పై నిర్లక్ష్యం..




- బదిలీపై వెళ్లిన స్పెషల్ ఆఫీసర్
- పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్):** మారుమూల పల్లె కదా.. మా గ్రామానికి ఎవరు వస్తారులే అని అనుకున్నారో ఏమో, గ్రామంలో పారిశుధ్యాన్ని పట్టించుకోవడం బొద్దిగా మరిచారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రసూల్ పల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. పారిశుధ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నెల 7 నుండి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు అందరూ పారిశుద్యాన్ని మెరుగుపరిచేందుకు స్పెషల్ డ్రైవ్ లో పాల్గొంటున్నారు. కానీ రసూల్ పల్లి గ్రామంలో మాత్రం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కంటికి కానరాకుండా పోయింది. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం అసలు ఈ గ్రామంలో మొదలు పెట్టారో..లేదో.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ స్పెషల్ ఆఫీసర్, భీమదేవరపల్లి మండల ఎంపీడీవో భాస్కర్ గత రెండు రోజుల క్రితం బదిలీ అయ్యారు. ఇక అడిగేవారు, లేకుండా పోయారు. గ్రామంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. గ్రామపంచాయతీ కార్యాలయం మధ్యాహ్నం అయ్యిందంటే చాలు, నిత్యం మూసే ఉంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో వీధులన్నీ అధ్వానంగా తయారయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు కాలువలు స్తంభించిపోయాయి. మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి ఉంది. కొన్ని వీధుల్లో డ్రైనేజీ లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సిబ్బంది కొరత, నిధుల కొరత ఉందంటూ అధికారులు పారిశుద్యాన్ని పట్టించుకోవడం లేదంటూ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకపక్క జిల్లా కలెక్టర్ స్పెషల్ డ్రైవ్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టినప్పటికీ, మారుమూల గ్రామాల్లో మాత్రం స్పెషల్ డ్రైవ్ ను అభాసుపాలు చేస్తున్నారు. మురుగునీరు



ఇంటిముందు పారడంతో, నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్న పరిస్థితులు నెలకొన్నాయి. పేరుకే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో దానిని అమలు చేయకపోవడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు.

# రైతులకు అన్యాయం చేస్తున్న మోడీ ప్రభుత్వం



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 13(అక్షరం న్యూస్ ):** ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ సమీపంలో మంగళవారం ఎడ్లబండితో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డుపై రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జాతీయ రైతు సంఘాల ఆధ్వర్యంలో స్వామినాథన్ కమిషన్ ప్రకారం రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలేక రైతు లు పురుగుల మందే పెరుగన్నామవుతుంది అని గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల పాలవుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఎక్కడ అన్యాయం జరుగకుండా రైతు కళ్ళల్లో ఆనందం నింప్పే విదంగా పనిచేయడం జరిగింది అని అన్నారు. కాంగ్రెస్ అధికారం కోల్పోయిన తర్వాత బిజెపికేంద్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా రైతుల కు అన్యాయం చేస్తుందని అదేవిధంగా రైతులు వినియోగించే ఎరువులకు భారీగా రేట్లు పెంచి రైతులు గిట్టుబాటు ధర లేకుండా నిండా ముంచిన బీజేపీ ప్రభుత్వం అని అన్నారు మూడు రోజుల నుంచి హర్యానా , పంజాబ్ రైతులు ఢిల్లీకి చెరుకోకుండా రోడ్లను తవ్వి ఇనుప కంచెలు దాటుకొని ఢిల్లీకి చేరుకున్న రైతులందరిని అక్రమంగా అరెస్ట్ చేసి కేసులు బనాఎంచి ఆ కేసులను వెంటనే ఎత్తివేయని రాహుల్ గాంధీ కోరారు రైతులు మనో దర్యంగా ఉండాలని కేంద్రంలో రబోయేది ఇందిరమ్మ రాజ్యం అని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పినందుకు రాహుల్ గాంధీకి రైతుల పక్షాన అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.. ఢిల్లీలో ఇక్కడి రైతులం అండగా ఉంటామని తెలిపారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ , పొత్కపల్లి రైతుల సహకార సంఘం మాజి చేర్మెన్ గోపు నారాయణరెడ్డి , కసరపు ఐలయ్య , మాజీ సర్పంచ్ మరవేని రామస్వామి , బొంగని రాజయ్య గౌడ్ , నాయకులు కె శ్రీనివాస్ , జంగ మహేష్ , శ్రీకాంత్ ఐలయ్య , పున్నారెడ్డి , లింగయ్య , రాములు , తిరుపతిరెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , రవీంద్రారెడ్డి , శ్రీకాంత్ , అరవింద్ , కిట్టస్వామి తదితరులు పాల్గొన్నారు...

# మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి




- గుడి చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలి
- నెల రోజుల్లోగా గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 13 (అక్షరం న్యూస్):** వచ్చే నెల 7 నుండి 9 వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం వేములవాడ పట్టణంలో అదనపు కలెక్టర్ పి.గౌతమి తో కలిసి జిల్లా కలెక్టర్ పర్యటించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను, గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను, గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

మహాశివరాత్రి జాతర సందర్భంగా దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**శివరాత్రి లోగా శివార్చన స్టేజ్ సిద్ధం చేయాలి..**

మహాశివరాత్రి జాతర లోగా గుడిచెరువు ప్రాంగణంలో 90 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న శివార్చన స్టేజ్ పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం తగదని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు శివార్చన స్టేజ్ ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గుడిచెరువు ప్రాంగణంలో భక్తుల కోసం షెడ్ లు నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆలయ అధికారులకు సూచించారు.

**గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణపై ప్రత్యేక దృష్టి..**

12 కోట్ల రూపాయలతో చేపడుతున్న గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని పర్యాటక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు ఎంతమేరకు పనులు పూర్తయ్యాయి అనే వివరాలను ఆరా తీశారు. సివిల్ పనులు పూర్తయ్యాయని, రెయిలింగ్ పనులు కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ల్యాండ్ స్కేపింగ్, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అబ్బురపరిచేలా లైటింగ్ అమర్చాలని కలెక్టర్ సూచించారు.

**గ్రంథాలయ భవనం నెల రోజుల్లోగా పూర్తి చేయాలి..**

వేములవాడ తహశీల్దార్ కార్యాలయ సమీపంలో పాఠకులు, పోటీ పరీక్షలు సన్నద్ధమయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం 1 కోటి 45 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిలో వేగం పెంచి, రాబోయే నెల రోజుల్లోగా గ్రంథాలయ భవనాన్ని సిద్ధం చేయాలని సూచించారు.

**బీటీ రోడ్ విస్తరణ, డ్రైనేజీ, లేయర్ పనులు శివరాత్రి లోగా పూర్తి చేయాలి**

వేములవాడ పట్టణంలో తెలంగాణ తల్లి చౌరస్తా నుండి కోరుట్ల బస్టాండ్ వరకు 600 మీటర్ల మేర 4 వరుసల రహదారి విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డుపై లేయర్ పనులను చేపట్టి మహాశివరాత్రి జాతర లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. బీటీ రోడ్ విస్తరణ, రోడ్డుపై లేయర్ నిర్మాణ పనులను చేపట్టి నిర్దేశిత గడువు లోగా పూర్తి చేస్తామని తెలిపారు. సందర్శనలో పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ కుమార్, ఆలయ ఈఈ రాజేష్, పర్యాటక శాఖ ఏఈ జీవన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## పిండ మార్పిడితో మేలు జాతి దూడల ఉత్పత్తి

- పశువైద్య కళాశాల ప్రధాన ఆచార్యులు కె. రాంచంద్రరెడ్డి



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 13 (అక్షరం న్యూస్):** పిండ మార్పిడి ద్వారా దేశవాళి దూడలను తెలంగాణలో అభివృద్ధి పరిచేందుకు శాస్త్రీయ ప్రయోగాలు చేస్తున్నట్లు కోరుట్ల పశువైద్య కళాశాల ప్రధాన ఆచార్యులు, ప్రాజెక్టు పిఎల్ కె. రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని మహిళ సహకార డెయిరీ సభ్యులకు చెందిన పాడి పశువులపై పిండ మార్పిడి వద్ధతులను ప్రయోగించారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ కోరుట్ల పశువైద్య కళాశాల, పివి. నరసింహారావు వశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల మిషన్ చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఐదు, ఆరు నెలలో రైతుల ఆవులలో పిండమార్పిడి చేస్తామని, పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు. మేలు జాతి దేశవాళి ఆవుల సంతతిని అభివృద్ధి పరుకొని, ఎక్కుల పాల ఉత్పత్తి, ఆదాయం, ప్రజలకు ఆరోగ్యం చేకూర్చే ఆవు పాలను ఉత్పత్తి చేయడమే లక్ష్యమన్నారు. గ్రామాలలో సుమారు 15 ఆవులకు పిండమార్పిడి ద్వారా గర్భధారణ చేయాలనుకుంటే శాస్త్రవేత్తలు మీ గ్రామాలకే వస్తారని వెల్లడించారు. ఇందులో ములుకనూరు డెయిరీ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లెని వారికీ అన్న దానం




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 13, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలో మతి స్థిమితం లేక కుళ్లిన పదార్థాలను తింటూ రోడ్డు పక్కన పడుకుంటున్న కొందరికి యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుమ్మ రాజ కుమార్ సరైన భోజన వసతి కల్పించారు.గత నాలుగు రోజులుగా ఈ కార్యక్రమం సాగుతుంది. కార్యక్రమంలో భాగంగా మంగళ వారం రోజు ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్ తో కలిసి పట్టణంలోని మతిస్థిమితం లేని అనాధలపై ప్రత్యేక దృష్టి సారించి,వారికి అన్నదానం చేశారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మతి స్థిమితం లేకపోవడంతో తమ ఫౌండేషన్ చేసే అన్నదాన కార్యక్రమ స్థలానికి రాలేకపోతున్నారని, రోడ్డు ప్రక్కన పడేసిన కుళ్ళిన ఆహార పదార్థాలు తింటూ కనిపించడంతో, వీరి దగ్గరికే భోజనం పంపిణి చేస్తున్నామని తెలిపారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే సంకల్పంతో యువ సంకల్ప ఫౌండేషన్ స్థాపించామని,మాకు చేతనైన సహాయాన్ని చేస్తున్నామని, ఈ కార్యక్రమం లో మనవతా వాదులందరు భాగ్యసాములు కావాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు




**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 13 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి ప్రత్యేక బస్సులో రోడ్డు మార్గం గుండ మెడిగడ్డ బ్యారేజి సందర్శనకు వెళ్తున్న సందర్భంగా టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిరా కోమల్ల టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్,మేకల నరేందర్,గాదె మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎస్సీ సెల్ మండల ఇన్చార్జ్ జీడి కంటి రాజ్ కుమార్, తోటకూరి రమేష్,కొలిపాక మల్లేష్,రంగు రాజు,గుగులోతు కొంరెల్లి, ఎంపీటీసీలు పెర్నె ఉష రవి, అల్లిబిల్లి కృష్ణ, నాయకులు కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## పేదల పోరాట నాయకుడు అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి

- ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి



వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఫిబ్రవరి 13 అక్షరం న్యూస్/ చెన్నారావుపేట మండల కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి కరపత్రాలను జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షాన ఇండ్లు ఇళ్ల స్థలాలు కనీస వసతుల సదుపాయాల కోసం నిరంతరం ప్రతిపించిన నాయకుడు ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి పిలుపునిచ్చారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమరజీవి కామ్రేడ్ తాండ్ర కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ విలువలతో పేదల పక్షాన పోరాడిన ప్రతి ఒక్కరూ ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అలాంటి మహనీయుడే కామ్రేడ్ తాండ్ర కుమార్ అని హైదరాబాద్ పట్టణంలో పదుల సంఖ్యలో గుడిసెలు పోరాటాలు చేసి వేలాది మందికి ఆశ్రయం కల్పించి అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు నేత అని సామాజిక వర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడంలో అహర్నిశలు కృషి చేశారని అలాంటి మహనీయుని ద్వితీయ వర్ధంతి ఈనెల 14న మియాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కేసెట్టి సదానందం మండల కార్యదర్శి జన్ను రమేష్ నాయకులు బిచ్యా నాయక్ సాంబయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక గ్రామీణ బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు...



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్):** తల్లాడ స్థానిక సిపిఎం కార్యాలయంలో షేక్ నన్నే సాహెబ్ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ హాజరై ఆయన మాట్లాడుతూ ఈనెల 16న ఎస్కేఎం పిలుపుమేరకు అఖిలపక్ష కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె గ్రామీణ బందుకు సిపిఎం మద్ధతుగా పార్టీ కార్యకర్తలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కార్పోరేట్లకు కారుచౌకగా కట్టబెడుతుందని ప్రజలపై పెను భారాలు మోపుతుందని రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను దొడ్డిదారిన అవలంబిస్తూ ప్రజాజీవన విధానాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, సేలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తమ్మినేని ని పరామర్శించిన తల్లాడ మండల సిపిఎం పార్టీ నాయకులు..



**ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 13( అక్షరంన్యూస్):** ఇటీవల అనారోగ్యానికి గురైన తమ్మినేని వీరభద్రం ని ఆయన స్వగృహం తెల్లారిపల్లిలో సిపిఎం తల్లాడ మండల కమిటీ సభ్యులు పరామర్శించి, ఆయన ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకొని తిరిగి ప్రజాక్షేత్రంలో ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని కోరారు .పరామర్శించిన వారిలో అయినాల రామలింగేశ్వర రావు, సేలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు పరామర్శించారు.

## నల్గొండ తరలిన బి.ఆర్ యస్ శ్రేణులు...




**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్):** నల్గొండలో జరిగిన బారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కలవకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన బహిరంగ సభకు వైరా నియోజకవర్గ వ్యాప్తంగా వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు నల్గొండ తరలి వెళ్లారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా జై కేసీఆర్ జై బి ఆర్ ఎస్ కంటూ నినాదాలు చేస్తూ చలో నల్గొండ అంటు భారీగా వాహనాల్లో వెళ్ళారు.


## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....

- కేసిరెడ్డి పల్లిలో జడ్పి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..



**బచ్చన్నపేట/ఫిబ్రవరి13/అక్షరం న్యూస్:** మండలంలోని కేసిరెడ్డి పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. డీఈవోగా కె.వర్ధిని, ప్రధానోపాధ్యాయులుగా పి.సాయి కిరణ్, ఉపాధ్యాయులుగా సిహెచ్. స్రవంతి, సిహెచ్. సాగర్, జె.అఖిల, సిహెచ్. హారిక, అరవింద్, పీఈటిగా శ్రావణ్, అటెండర్ గా రాకేష్ లు బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వర్తించిన బాధ్యతల ప్రకారంగానే భవిష్యత్ లో వారి కలలను సాకారం చేసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహ చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వంశీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మార్కెట్ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య..



**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 13( అక్షరంన్యూస్):** వైరా మండలం ముసలమడుగు గ్రామంనకు చెందిన తడకమళ్ళ నాగార్జున, రంజాన్ ముద్దుల కుమారుడు వంశీ ప్రమాదవశాస్తూ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ సందర్భంగా వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మా రోశయ్య మంగళవారం ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉంటాయని మొదటి సంవత్సర విగ్రహావిష్కరణకు హాజరైన వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వెంకటేశ్వర్ల, రాధాకృష్ణ, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ స్టాఫ్ ఆందోళన ఫలితం

- మైనింగ్ స్టాఫ్‌కు సూటబుల్ జాబ్ ఇవ్వడం కోసం మెడికల్ పరీక్షలకు పిలిచిన యాజమాన్యం.
- కృషి చేసిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 13/అక్షరం న్యూస్:** సింగరేణి లో ఏదేని కారణాల చేత మైనింగ్ స్టాఫ్ అండర్ గ్రౌండ్ లో అన్ పిట్ ఐతే సర్ ఫేస్ లో సేమ్ డిసిగ్నేషన్ ఇవ్వాలని మైనింగ్ స్టాఫ్ గత కొన్ని సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా,గుర్తింపు సంఘం ఏఐటీయుసి కృషి తో 18 మంది మైనింగ్ స్టాఫ్ కు ఈ నెల19 న కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో మెడికల్ ఎగ్జామ్ కు హాజరు కావాలని,వారికి సర్ఫేస్ లో సేమ్ డిసిగ్నేషన్ ఇవ్వబడుతుందని యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్,మైనింగ్ స్టాఫ్ నాయకులు మిట్ట శంకర్,నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, పెర్క మహేందర్ లు ఒక సంయుక్త ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో 2022 ఎప్రిల్ 19 న చేసుకున్న ఒప్పందం ప్రకారం వారికి సూటబుల్ జాబ్ ఇవ్వాల్సి ఉండగా,ఇవ్వక పోవడం మూలంగా అట్టి ఒప్పందం ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో కొత్తగూడెం లో హెడ్ ఆఫీస్ ముట్టడి జరిగిందని,దీని ఫలితమే నేడు సింగరేణిలో18 మంది మైనింగ్ స్టాఫ్, ఈఅండ్ఎం సూపర్ వైజర్లకు అండర్ గ్రౌండ్ లో అన్ పిట్ ఐతే సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడం కోసం ఈనెల 19 న కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో జరిగే మెడికల్ ఎగ్జామ్ కు హాజరు కావటానికియాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని, దీని గురించి గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు కృషి చేశారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు.అట్లాగే భవిష్యత్తులో ఎలాంటి కండిషన్ లు లేకుండా అండర్ గ్రౌండ్ కు అన్ పిట్ ఐతే బేషరతుగా సర్ ఫేస్ లో సేమ్ డిసిగ్నేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మైనింగ్ సూపర్ వైజర్లకు సూటబుల్ ఉద్యోగాల విషయంలో ఇప్పటికే చాల ఆలస్యమయిందని చివరకు ఫిబ్రవరి,19న వారికి మెడికల్ ఫిట్ చేసిన తరువాత ఆర్డర్లు ఇవ్వబడుతాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అద్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజ్ కుమార్ లు తెలిపారు.ఏఐటియుసి కృషిని గమనించగలరని మైనింగ్ సోదరులను వారు కోరారు.

# సమాచార శాఖ హెడ్ ఆఫీస్‌కు డి.పి.ఆర్.ఓ మామిండ్ల దశరథం బదిలీ...

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 13 (అక్షరం న్యూస్):** సమాచార, పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కు జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల బదిలీల నేపథ్యంలో జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు. ప్రస్తుతం సమాచార హెడ్ ఆఫీస్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో మామిండ్ల దశరథం కొనసాగుతూ.. జిల్లా ఇంచార్జీ బాధ్యతలు చూస్తున్నారు. ఇదే జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ వీరి స్వగ్రామం. రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఐదున్నర సంవత్సరాలు గా మామిండ్ల దశరథం సేవలు అందించారు. సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్, జగిత్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి గానూ పని చేశారు.

ఫ్రెండ్లీ ఆఫీసర్ గా పేరుపొందారు. గతంలో కీలకంగా ఉన్న సిద్దిపేట,



రాజన్న సిరిసిల్ల జిల్లాలో సమర్థవంతంగా పని చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రత్యేక డాక్యుమెంటరీ లు రూపొందించారు.

మీడియా ను ఎప్పటి కప్పుడు సమన్వయం చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చడంలో విశేష కృషి చేశారు. కరీంనగర్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కార్యాలయంలో అదనపు పౌర సంబంధాల అధికారి గా పని చేసిన శారద ను సిరిసిల్లకు బదిలీ చేసి ఇంచార్జీ డిపిఆర్ఓ గా నియమించారు.

( మంగళవారం రోజు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఎం హనుమంత రావు ను పూల మొక్కతో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మామిండ్ల దశరథం )

# ప్రతిభను వెలికితీసేందుకు పరీక్షలు ఉపయోగపడతాయి..

- పిఎస్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయం..
- ఎంఈవో దామోదర ప్రసాద్




**ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్):** తల్లాడ :ప్రతిభా పాటవ పరీక్షలు విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడతాయని మండల విద్యా శాఖాధికారి దామోదర ప్రసాద్ తెలిపారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ, జిల్లా కామన్ పరీక్షా విభాగం సౌజన్యంతో జరిగిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. తల్లాడ మండలంలోని వివిధ ప్రభుత్వ, జిల్లా -పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాఠశాలకు ముగ్గురు చొప్పున పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర ప్రసాద్ -మాట్లాడుతూ పిఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేకించి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్య పట్ల మక్కువ చూపిస్తూ పరీక్షలు నిర్వహించడమే కాకుండా వసతులు కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు -తెలియజేస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. తల్లాడ మండల స్థాయిలో జెడ్పిహెచ్ఎస్ కుర్నావల్లికి చెందిన ఉమశ్రీ మొదటి స్థానంలో నిలవగా జెడిఎస్ఎస్ నూతనకల్ విద్యార్థి వైశాలి రెండవ స్థానాన్ని, బిల్లుపాడుకు చెందిన కొలిపాక కోటేశ్వరి మూడవ స్థానాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పారపల్లి ప్రసన్న, జివన్ మురళికృష్ణ, పులి శ్రీనివాస్, ఈ. కోటేశ్వరరావు, శ్రీమతి -కరుణ, కమలాకర్రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సోదరిని మృతికి నివాళులర్పించిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క...

**ఖమ్మం/వైరా ఫిబ్రవరి 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి చేరుకున్నారు. తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని వైరాకు తరలించారు. వైరాలో తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు పార్థివదేహానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తన అన్న పార్థివ దేహం వద్ద డిప్యూటీ సీఎం మల్లు భట్టి దంపతులు కంటతడి పెట్టారు. డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి సోదరుడు తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి, పలువురు పార్టీ నేతలు అధికారులు నివాళులర్పించారు నేడు ఉదయం 9 గంటలకు స్వగ్రామం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డాక్టర్ మల్లుకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాక సందర్భంగా వైరా ఏసిపి రహమాన్ ఆధ్వర్యంలో వైరా స్నానాల లక్ష్మీపురం గ్రామంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# విద్యార్థిని, విద్యార్థులకు కనీస సామర్థ్యాలపై అవగాహన

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 13/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కనీస సామర్థ్యాలపై అవగాహన కల్పించడం కోసం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు2 వాలంటీర్లను పిల్లల కోసం కార్యక్రమంలో పాలుపంచు కోవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు 2 ఆధ్వర్యంలో పిల్లల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీవో హాజరై పిల్లలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ ,విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రధాన చార్యులు మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు యూనివర్సిటీ ఫీజు ఆర్థిక భారంగా మారుతుందని పిఓ దృష్టికి తీసుకురాగా, ఈ ఆర్థిక భారాన్ని గిరిజన విద్యార్థుల కొరకు తప్పకుండా ఐటీడీఏ భరిస్తుందని ఆయన వారికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లను పిల్లల కోసం కార్యక్రమంలో పాలుపంచుకున్న వారితో వారి అనుభవాలను లలిత కుమారి మరియు ఇమ్రాన్ విద్యార్థుల ద్వారా తెలుసుకొని వారిని సరైన నైపుణ్యాలపై ఉద్దేశించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు జాన్ మిల్టన్, పిల్లల కోసం స్టేట్ బృందం అభిజిత్, రో మిల్ల ,అస్త్ర ,ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు 2 పిఓలు ,ఎస్. శ్యాంప్రసాద్, డాక్టర్ వీరన్న, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర మరియు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

